# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 13, మే 2025 16 పేజీలు





# వెల్‌కమ్ టూ రామప్ప

## సుందరీమణుల రాకకోసం ముస్తాబు

2లో

మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. ప్రపంచ సుందరీ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్యమిస్తుంది.. సుందరీమణులు సందర్శించే పర్యాటక ప్రదేశం రామప్ప ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. ప్రపంచ సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది.. 14వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు వచ్చి సందడి చేయనున్నారు. అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.

ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప)

- సర్వాంగ సుందరంగా రామప్ప
- అందాల భామలు రాక...
- కట్టడిలో వానరల మూక..
- భద్రతా బలగాల ఆధీనంలో రామప్ప...
- సరికొత్త అందాలతో ముచ్చట
- గొలుపుతున్న హరిత హోటల్ ప్రాంగణం

## పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు

- కాళేశ్వర క్షేత్రం ఘట్టానికి వేదిక కాబోతోంది
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



16లో

పుష్కర పనులను పరిశీలిస్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## తప్పుకునేదే లేదు మాట ఇస్తే...

నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు : మంత్రి సీతక్క



2లో

## ప్రజాసమస్యల వినతులపై ప్రత్యేకదృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16లో

## ఇళ్ల మంజూరీలో అవినీతి బాగోతం

ఇళ్ల మంజూరులో ఎవరి వాటా ఎంత..?

ప్రశ్నించేవారే మోసాలు చేస్తే ఎలా..!



8లో




# వెల్‌కమ్ టూ రామప్ప..

**కొత్తరూపు దిద్దుకుంటున్న రామప్ప..**

ప్రపంచ సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది.. వారి రాకతో అబ్బురపోయేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రామప్పలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.. రామప్ప ఆలయం విద్యుత్ దీపాల కాంతులతో జిగేల్ మని వెలగను న్నాయి. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వావ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకోనున్నాయి.. విద్యుత్ దీపాల కాంతు లతో వెలిగిపోనున్నాయి.. అందగత్తెలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణా లు ఎలా దగదగలాడుతుంటాయో ఈనెల 14న చూడాల్సిందే..

**ముమ్మరంగా అభివృద్ధి పనులు..**

రామప్పకు ప్రపంచ సుందరీమణుల రాక నేపథ్యంలో ప్రసాద్ స్కీంలో భాగంగా అభివృద్ధి పనులు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్ర పర్యాటకానికి మరింత ప్రాచుర్యం తెచ్చేలా వీరిని రాష్ట్రంలోని పలు ముఖ్య ప్రాంతాలకు తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే వివిధ దేశాలకు చెందిన 30 మంది సుందరీమణులు మే 14న రామప్ప ఆలయంలోని అద్భుత శిల్పకళ సందర్శనకు రానున్నారు. రెండు గంటల పాటు రామప్ప ఆలయంలో సందడి చేయనున్నారు. అనంతరం సరస్సులో బోటు షికారు చేస్తారని, టూరిజం కాటేజీల్లో కాసేపు సేదతీరి వెళ్లనున్నారు. వారి పర్యటన సౌకర్యవంతంగా సాగేలా పనులు చేపట్టారు. ఇప్పటికే పర్యాటకులకు అనుగుణమైన సౌకర్యాలు ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన భవన సముదాయం ఏర్పాటుకు ప్రసాద్ పథకంలో రూ.62 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ పథకంలో మంజూరైన ఫుడ్ కోర్టు, స్టాళ్లు, మరుగుదొడ్లు, సమాచార కేంద్రం, విశ్రాంతి మందిరం, సమావేశ మందిరం, కాకతీయుల కళాతోరణం, ఫౌంటేషన్ నిర్మాణం, పచ్చదనం, సుందరీకరణ తదితర పనులు పూర్తయ్యాయి.

**అందాల భామలు రాక...**

**కట్టడిలో వానరల మూక..**

రామప్ప సందర్శనకు ప్రపంచ సుందరీమణుల రాకతో వారి భద్రత దృష్ట్యా రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న కోతులను అక్కడి నుంచి తరలిస్తున్నారు. రామప్ప దేవాలయ పరి సర ప్రాంతాల్లో కోతుల బెడద విపరీతంగా ఉంటుంది. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడే ఉన్న కోతులు ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నా యి. ఆలయానికి వచ్చిన భక్తుల చేతిలో తిను బండారాలు లాక్కొని వారిపై పడి గాయపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. సుందరీ మణుల ఇక్కడికి రానుడడంతో.. వారికి భద్రత కల్పించేందుకు కోతుల బెడద నుండి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యే క జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగం గానే రామప్ప పరిసరాల్లో సంచరిస్తున్న కోతుల ను వలవేసి పట్టుకొని వాటిని ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సరికొత్త అందాలతో ముచ్చట గొలుపుతున్న హరిత హోటల్ ప్రాంగణం. రామప్ప సరస్సు వద్ద ఫ్లోటింగ్ జెట్టీ బోటు, కట్టపై నుంచి సరస్సులోకి దిగేందుకు వీలుగా మెట్లు కట్టించారు. పర్యాటక శాఖకు చెందిన హరితా హోటల్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కట్టపై నుంచి హరితా హోటల్ వరకు రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయి. జాతీయ రహదారులపై గుంతలు పూడ్చడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, చెట్ల మొదళ్లకు రంగులు అద్దడం, మొక్కలు లేని చోట్ల నాటడం లాంటి పనుల్లో అధికారులు దగ్గరుండి పనులను పరిశీలిస్తున్నారు.

**రామప్ప సందర్శనకు అనుమతి లేదు..**

ప్రపంచ సుందరీమణులు యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్. దివాకర అన్నారు. ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, సుందరీమణులు వస్తున్న రోజున రామప్ప సందర్శనకు అనుమతి లేదన్నారు. 14న సాయంత్రం 4 గంటల సమయంలో సుమారు 35 మందికి పైగా సుందరీమణులు రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్నారని తెలిపారు. మూడు గంటల పాటు వారు అక్కడే ఉంటారని, దీంతో పాలంపేట సమీపంలోని ఆర్చి లోపలికి మధ్యాహ్నం 2 గంటల నుంచి అనుమతి ఉండదన్నారు. అదే విధంగా రామప్ప పరిసరాల్లో సుమారు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను నిషేధించినట్లు చెప్పారు. రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫొటోలు, వీడియో తీయడానికి వీల్లేదని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే అనుమతి ఉంటుందని, ఇతర ప్రదేశానికి వెళ్లడానికి వీలు ఉండదన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పూర్తిస్థాయిలో సహకరించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలన్నారు.

**భారీ బందోబస్తు ఏర్పాట్లు..**

రామప్పకు ప్రపంచ సుందరీమ ణుల రాకతో సుమారు వెయ్యి మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ శబరీష్ అన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేశామని, పోలీసు భద్రత బలగాల నడుమ కార్య క్రమం జరుగుతుం దని, భద్రతకు ఎట్టి పరిస్థి తుల్లోనూ ఆటంకం కలిగించకూడదని, ఈ కార్యక్రమం విజయ వంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నామన్నారు. పాత్రికేయులు, ప్రజలు సహకరించాలని అన్నారు.

# తప్పుకునేదే లేదు.. మాట ఇస్తే

## నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి సీతక్క

మంగపేట మే12, ప్రభాత వార్త : ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి సీతక్క అన్నారు సనిగకుంటలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసారు మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలం శనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చోరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు తూకాలతో మోసపోతున్న వినియోగదారులు!!

**వే బ్రిడ్జీలు, స్క్రాప్, స్టీలు దుకాణాల్లో అధికంగా మోసాలు..!!**

**మార్కెట్ పరిసరాల్లో చిల్లర వ్యాపారులది అదే దారి..!!**

**పండ్లు, కూరగాయలు బండరాళ్ళతో తూకాలు !!**

**ఎలక్ట్రానిక్ కాటాల్లో సైతం భారీ మోసాలు!!**

**మొద్దు నిద్రలో తూనికల కొలతల శాఖ అధికారులు**

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో వ్యాపారుల చేతివాటంతో వినియెగదారులు నిలువుదోపిడికి గురవుతున్నారు. తూకాల్లో మెసాలు యథేచ్ఛగా జరుగుతుండడంతో ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. రోడ్డుపక్క తోపుడు బండ్లపై పళ్ళు విక్రయించే వ్యాపారుల దగ్గర నుండి మార్కెట్ లో కూరగాయల వ్యాపారులు, కిరాణ, చౌక ధరల దుకాణాలు, పెట్రోల్ బంకులు, ఎరువులు, పురుగు మందులు, పాల పాకెట్లు ఇలా ప్రతి చోటా అక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇక స్టీలు అమ్మే దుకాణాల్లో, వే బ్రిడ్జీలలో సుమారుగా క్వింటాలుకు 5 నుండి 10 కిలోల వరకు తూకాల్లో మోసాలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్న తునికల కొలతల శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారు. వ్యాపారులు మెసాలను అరికట్టేందుకు ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ కాంటాలను కూడా వ్యాపారులు తమకు అనూకూలంగా మార్చుకుంటున్నారు ఒక్కకిలోకు సుమారు 50 నుండి 100 గ్రాముల వరకు తక్కువగా ఉంటుందని పలువురు వినియెగదారులు పెర్కొంటున్నారు. మరికొందరు వ్యాపారులు బండ రాళ్ళను తుకాలలో వినియెగిస్తున్నారు. వీటిలోనే వ్యాపారులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు స్ప్రింగులో మార్పులు చేసి కిలోకు 100 గ్రాముల వరకు మెసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా మెసాలు కూరగాయల మార్కెట్, పండ్లు విక్రయించే వ్యాపారులు, కిరాణ దుకాణాల్లో ఎక్కువగాజరుగుతున్నాయి. పట్టణంతో ఉన్న పెట్రోల్ బంకుల్లో సైతం కొలతల్లో తేడాలు ఉంటున్న పట్టించుకునేవారు కరువయ్యారు. ఇక పట్టణ శివారులో ఉన్న వే బ్రిడ్జీలలో సైతం భారీగా మోసాలు జరుగుతున్నాయి. ఇసుక లారీల తుకాల్లో పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్నారు. ఇసుక వ్యాపారులు వే బ్రిడ్జీల నిర్వహకులతో కుమ్మకై వినియోగదారులను నిండా ముంచుతున్నారు. వాహనాన్ని బట్టి ఒక్కో లారీలో 25 నుండి 40 టన్నుల దాక ఇసుక వస్తుంది. అయితే కాంటా చేసే సమయంలో లారికి 10 టన్నుల దాక ఇసుక ఎక్కువ ఉన్నట్లు వే బ్రిడ్జీల నిర్వహకులు బిల్లులు కొట్టి అధికంగా వచ్చిన డబ్బులను వ్యాపారులు, వే బ్రిడ్జీల నిర్వహకులు పంచుకుంటూ వినియోగదారుల జేబులను గుల్లా చేస్తున్నారు. ఇప్పటికైన ప్రత్యేక విజిలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేసి తూనికల కొలతలపై తనీఖీలు నిర్వహించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు..మొద్దునిద్రలో తునికల కొలతలశాఖ అదికారులు.. ఎలక్ట్రానిక్ కాంటాలను క్రమం తప్పకుండా ఏడాదికో సారి కాంట రాళ్ళ తుకాలను రేండేళ్ళకోసారి తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేసి ముద్రవేయాల్సి ఉంటుంది. కాని అది ఎక్కడ ఆమలు కావడం లేదు. వ్యాపారుల నుంచి మాముళ్ళు పొందుతూ సంబంధిత ఆధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ కాంటాల్లో కూడా మోసాలు జరుగు తున్నట్లు వినియోగదారుల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతో వినియెగదారులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఇంత జరుగుతున్న తునికల కొలతల శాఖ అదికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. తప్పుడు తూకాలతో పట్టుబడిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఆదివారం జరిగే వారాంతపు సంతలో వ్యవసాయ మార్కెట్ లో ఎలక్ట్రానిక్ కాంటాల్లో వ్యాపారులు మోసాలకు పాల్పడుతూ రైతులను నిలువుదోపిడి చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇక మార్కెట్ బయట చిల్లర వ్యాపారం చేసే వ్యాపారుల తీరు అయితే చెప్పనక్కర లేదు. ఆమాయక పేద రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్మే ందుకు వస్తే క్వింటాలు ధాన్యంకు 10 కిలోల వరకు దండే కొడుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. తుకాల్లో మోసాలు జరుగుతున్న ఎవరైన ఫిర్యాదు చేసిన, దిన పత్రికల్లో




వార్తలు వచ్చిన తనీఖీల పేరుతో వచ్చే అధికారులు వ్యాపారులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని నామ మాత్రపు తనీఖీలు చేస్తున్నట్లు వినియోగదారుల నుండి విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తుకాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

# కడుపు నొప్పితో వస్తే కాటికి పంపారు..

**హన్మకొండ బంధన్ హాస్పత్రి వద్ద ఉద్రిక్త..**

**వైద్యుల నిరక్ష్యత్లో ఓ నిండు ప్రాణం బలి..**

**శవంతో నిరసన వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు..**

**ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు..**

**హాస్పత్రిపై విచారణ చేపట్టిన సంబంధిత అధికారులు**

*వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 12*

వైద్యుల నిరక్ష యంతో ఓ నిండు ప్రాణం కోల్పోయిన ఘటన గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్లో సోమవారం చోటు చేసుకుంది. భాదితకుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రావు అనే వ్యక్తి ఆదివారం కడుపు నొప్పితో హన్మకొండలోని బంధన్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. అడ్మిట్ చేసుకున్న హాస్పత్రి వైద్య సిబ్బంది అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం మహేందర్‌రావు మృతి చెందారని ఆస్పత్రివారు తెలపడంతో కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. బీఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు. నిపుణులైన అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా ట్రీట్‌మెంట్ ఎలా చేశారని ప్రశ్నిస్తే, కేసు కాంప్లికేట్ అయిందని అయినా వైద్యం సరిగ్గానే చేశామని వైద్యులు పేర్కొన్నారని వెల్లడించారు. హాస్పిటల్ ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టడంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న బంధన్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాలు కోల్పోయిన మృతుడి ముగ్గురు కూతుల్లతో హాస్పత్రి యాజమాన్యం రహస్య చర్చలు చేసినట్టు తెలుస్తోంది. హాస్పిటల్ వైద్యుల నిరక్ష యంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా వైద్యాధికారి బృందం హాస్పిటల్ కి వెళ్లి విచారణ చేపట్టింది. గతంలో బంధన్ హాస్పిటల్‌లో వైద్యం వికటించిన భాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న 'బంధన్' ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితులు, నగరవాసులు కోరుతున్నారు.






## జాతీయ సేవాపథకం వాలంటీర్లుగా కేయూఎన్ఎస్ఎస్ విద్యార్థులు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ, బయో టెక్నాలజీ విభాగ ఇద్దరు జాతీయ సేవా పథకం వాలంటీర్ లు శ్రీజా జాదవ్, గుజ్జర వికాస్ తేజ మే 15, 16 వ తేదిలలో కర్ణాటక లోని, మంగళూర్‌లోని ఎనెపోయా డీమ్డ్ యూనివర్సిటీలో జరుగు "ఐకాన్ యూత్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ - 2025" కు ఎంపిక అయినట్టు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా బయో టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ టి. శాస్త్రి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి. రాధిక, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.






### ఉరుములు మెరుపుల వర్షాల పట్ల

## ప్రజలు ఈ రక్షణ చర్యలు పాటించాలి.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.**

*వరంగల్ కలెక్టరేట్ మే 12 ప్రభాతవార్త :*

ఉరుములు మెరుపులతో వర్షాలు కురిసే సమయంలో బహిరంగ ప్రదేశాలలో ఉండే ప్రజలందరూ తప్పనిసరిగా రక్షణ చర్యలు పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలు సూచనలు చేశారు. సూచనలు చేశారు. వర్షం కురిసే సమయంలో చెట్టు కింద నిలబడరాదని, చెట్టు దగ్గర ఉండటం చాలా ప్రమాదకరం మెరుపు చామరాలు చెట్లను తాకే అవకాశం ఉందని సూచించారు. ఐరన్, లోహ వస్తువులకు దూరంగా ఉండండి వీటి ద్వారా మెరుపు ఆకర్షితమోవుతుందని తెలిపారు. నీటి ప్రాంతాల నుండి దూరంగా ఉండాలని, సరస్సులు, నదులు, చెరువులు వంటి నీటి ప్రాంతాలలో ఉండడం ప్రమాదకరమన్నారు. వర్షాలు కురిసే సమయంలో గొడుగు, రాడ్లు వంటివి ఉపయోగించవద్దని, బహిరంగ ప్రదేశాల్లో పరిగెడుతూ, నిలబడుతూ వద్దని, ఒకవేళ ఓపెన్ ప్రదేశంలో ఉన్నట్లయితే మీ రెండు కాళ్లు దగ్గరగా పెట్టుకుని భూమిపై కూర్చోవడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించవదని, ఇవి మెరుపు ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. వాహనం ఉంటే దానిలో ప్రవేశించండి కారు వంటి లోపల వాహనాల్లో ఉండడం సురక్షి తంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. భద్రమైన భవనాలు, లోపల ఉన్న వాహనాలు మెరుపు నుండి రక్షణ కలిగిస్తాయని, చెట్లు, గజిబిజి ప్రదేశాలు షెడ్లు వంటి తాత్కాలిక ఆశ్రయాలు సురక్షి తమైనవి కావని, ఐసోలేటెడ్ చెట్ల కింద నిలువద్దని సూచించారు. తడి నేలలు మెరుపు ప్రసరణకు అనుకూలంగా ఉంటాయి అందువల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గొలుసులు, గొడుగులు, సైకిల్ వంటి లోహపు వస్తువులు మెరుపు ఆకర్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అందువలన వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. తక్కువ ఎత్తు ఉన్న ప్రదేశంలో కూర్చోవాలని, భూమిపై పూర్తిగా పడుకోవడం ప్రమాదకరమని, గుంపుగా ఉండవద్దు వ్యక్తులు ఒకరినొకరు దూరంగా ఉండాలని సూచించారు. కారులో ఉన్నట్లయితే కారు తలుపులు మూసి లోపల ఉండాలని, లోహపు భాగాలను తాకవద్దని, బురద, తడి నేలపై నిలపరాదని నిపుణులు చెప్పినట్టు తెలిపారు. కాంపౌండ్ గోడలను ఆనుకొని నిలబడవద్దని, ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు వాడటం ఆపేయాలని, ఎరుపు, స్టీల్ మెటల్ వాడే పనులు ఆపండి. ఎలక్ట్రిక్ పోల్స్ కి దూరంగా ఉండాలని, అందుకు జిల్లా ప్రజలందరూ అకాల వర్షాల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించుటకు పైన సూచించబడిన రక్షణ తప్పనిసరిగా పాటించాలని




## నేరాలు-దారుణాలు

### బావిలో దూకి రైతు ఆత్మహత్య

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన గిరిజన రైతు బానోతు హచ్య (50) వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. సాగు చేసిన పంటల దిగుబడులు సరిగా రాక చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితిలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి కొడుకు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



### గంజాయి కలిగిన యువకుడు అరెస్టు

*భీమదేవరపల్లి మే 12 ప్రభాతవార్త;*

ముల్కనూర్ గ్రామ శివారులో గంజాయి కలిగిన యువకుడ్ని ఎస్సై సాయి బాబు అరెస్ట్ చేశారు. స్థానిక ఎస్సై సాయి బాబు తెలిపిన వివరాల



ప్రకారం ఈనెల 11న సాయంత్రం సమాచారం మేరకు ముల్కనూర్ శివారులోని నరహర తండా సిబ్బందితో వెళ్తుండగా ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రజ్వల్ (19) పోలీస్ సిబ్బంది చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా గత సంవత్సరం నుండి గంజాయి అవసరం ఉన్నప్పుడు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పంజాల సిద్ధార్థ ( 21) దగ్గర నుండి గంజాయి విక్రయిస్తానని ఈరోజు 5 ప్యాకెట్లు గంజాయి విక్రయించి తెచ్చుకొని తరచుగా నరార్ తండా రోడ్డు కు కొంత దూరంలో మామిడి చెట్టు వద్దకు వెళ్లి గంజాయి సేవిస్తానని నిందితుడు తెలపడంతో అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్టు ఎస్సై తెలిపారు.

### కోడిశాల మిట్టలోవ్యక్తి పై అడవి దున్న దాడి

*గంగారం మే 12ప్రభాతవార్త*

గంగారం మండలంలోని కోడిసలమిట్టా గ్రామంలో తూనికి ఆకుల సేకరణకు వెళ్లిన గుంట సూర్యకాంత్ అనే వ్యక్తిపై సోమవారం ఉదయం అడవి దున్న దాడి చేయగా సూర్యకాంత్ కుడి తొడ భాగంలో తీవ్రమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కొరకు నర్సంపేట కు 108 లో తరలించారు



### కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా ఆచార్య వరలక్ష్మీ

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా ఆచార్య పి.వరలక్ష్మిని రెండు సంవత్సరాల కాలంకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య రాజేందర్ కట్ల నుంచి భాద్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వరలక్ష్మిని అభినందించారు.

కాటారం వార్త

# ప్రభుత్వ వైద్య సేవలను విస్తృతపరచాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**సివిల్ ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి కృషి**

**విద్య ,వైద్య రంగానికి ప్రత్యేక కృషి**

*చిట్యాల, మే 12 ప్రభాతవార్త:*

ప్రభుత్వ వైద్యాన్ని ప్రతి రోగికి అందించి, ఉచిత సేవలను విస్తృతపరచాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఆయన సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులు అన్నింటిని కలియతిరిగి రోగులను పరామర్శించారు. ఆసుపత్రిలో అందుకున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సివిల్ ఆస్పత్రిలో ఉన్న సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చూసి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలోని వైద్యుల కొరత ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో వైద్యుల ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం త్వరలో 600 వైద్యుల ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. అప్పటివరకు స్థానిక మండలం నుండి , ఇతర



మండలాల నుండి అర్హులైన వైద్యులు ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని, వారికి తమ వంతుగా వేతనం రూ 1.50 లక్షలను అందించే బాధ్యత తనదని ఈ సందర్భంగా ప్రకటన జారీ చేశారు. డెంటిస్ట్ కు సంబంధించి పూర్తిస్థాయిలో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. వెంటిలేషన్ సైతం అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చా రు. వైద్యులకు క్వార్టర్ ల సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆస్పత్రి ప్రధాన రోడ్డు నుండి గేట్ వరకు సీసీ రోడ్డు నిర్మా ణం చేపడతామని, సెంటర్ లైటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో సకల సౌకర్యాలు పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులు దైవ సమానులుగా భావించి ఆస్పత్రికి వచ్చే రోగులకు ఉత్తమ వైద్య సేవలను అందించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, వైద్య లు ప్రశాంతి, జగన్నాథ రావు, వివేక్, అఖిల, క్రాంతి, హెడ్ నర్సు లు నీరజారాణి, విజయ కుమారి, స్టాఫ్ నర్సు లు ఉదయశ్రీ, శిరీష, స్రవంతి, రాధా, స్వప్న, సంధ్య, కవిత, శ్వేత, సంధ్య, సునీత, భారతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్ కుమార్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆరేపల్లి మల్లయ్య, గంగాధరి రవీందర్, చిలుముల రాజమోళి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ రఘుపతి**

*చిట్యాల, మే 12 ప్రభాతవార్త:*



విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో కాంప్లెక్స్ పరిధిలోని స్థానిక హైస్కూల్లో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు శారీరక మానసిక వికాసం కొరకు ఆటపాటలు , చిత్రలేఖనం, యోగ, వ్యాయామ తదితర వినోద కార్యక్రమాలను శిక్షణలో ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక విద్యార్థులు, మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు బొమ్మ రాజమోళి, బుర్ర సదయ్య, గోపగాని భాస్కర్, సిఆర్పి రాజు, గ్రామస్తుడు కనకం భద్రయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి**

*చిట్యాల, మే 12 ప్రభాతవార్త:*



మండల కేంద్ర ంలోని క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి కోరారు. సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు హాజరుకావాలని మండల అధ్యక్షుడు తిరుపతి కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాల అందజేత

**ఏఎంఆర్ సిఎస్ఆర్ నిధుల ద్వారా**

*మల్హర్ రావు, మే 12, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల (కాపురం) గ్రామాలలో జెన్కో సంస్థ ద్వారా ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సిఎస్ఆర్ నిధుల ద్వారా స్థానిక తాడిచర్ల ప్రభుత్వాసుపత్రికి రెండు లక్షల విలువ చేసే వైద్య పరికరాలను సోమవారం మండల వైద్యాధికారి వినయ్ భాస్కర్ కు అందజేయడం జరిగింది. ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎంఆర్ జనరల్ ఫిజీషియన్ శ్రీకాంత్ ద్వారా వైద్యాధికారి వినయ్ భాస్కర్ కు ఈ పరికరాలను అందించారు.ఇందులో ఈసీజీ మిషన్, ఫ్రిడ్జ్, నెబ్లైజర్, కంప్యూటర్, ప్రింటర్, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సి బి పి కెమికల్స్, ఎక్స్రే ఫిలిమ్స్, ఎక్స్రే కెమికల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్ ఆర్ డి జి ఎం రమేష్ బాబు, సి ఎస్ ఆర్ సూపర్ వైజర్ బొబ్బిలి నరేష్, హెచ్ ఆర్ అడ్మిన్ ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని ఏఎంఆర్ జనరల్ ఫిజీషియన్ శ్రీకాంత్ కోరారు.

## పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలి

**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు**

*మల్హర్ రావు, మే 12, ప్రభాతవార్త*



మండలంలోని పెద్ద తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల గాధంపల్లి గ్రామంలో శ్రీ వీర సుబ్రహ్మణ్య స్వామి మరియు శ్రీ దత్తత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మరియు పెద్దతుండ్ల లో శ్రీ దత్తత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండాలని,సుబ్రహ్మణ్య స్వామి, దత్తాత్రేయ స్వామి దీవెనలు ప్రజల పైన నిండుగా ఉండాలని దుద్దిల్ల శ్రీను బాబు గారు అన్నారు. తాడిచర్ల సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడతల రాజయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కొండ రాజమ్మ, కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, బండా విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల రవీందర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*కాటారం, మే 12, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రానికి చెందిన గాడిచర్ల అశోక్ అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు విద్యుత్ షాక్‌తో సోమవారం మృతి చెందింది. కాటారం గ్రామ సమీపంలో వ్యవసాయ పనుల నిమిత్తం దుక్కిటెద్దులను మేత మేపిస్తుండగా ప్రమాదవశాత్తు సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన తెలుసుకున్న వెంటనే విద్యుత్, పశు వైద్య సిబ్బంది చేరుకొని వివరాలు సేకరించారు. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు. బాధిత రైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ఎంపిపి జన్మదిన వేడుకలు

*కాటారం, మే 12, ప్రభాతవార్త*



ఘనంగా కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య జన్మదిన వేడుకలను ఆదర్శనగర్ కాలనీలో మిత్రులు కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కాటారం మాజీ ఉపసర్పంచ్ యాని శ్రీనివాస్ మాట్లాడుతూ..పంతకాని సమ్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, సంపూర్ణ ఆయూరారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించడంతో పాటు ప్రజాసేవలో అనునిత్యం పేద ప్రజల కోసం సహాయపడటంలో ముందు ఉండే వ్యక్తి అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్, హట్కర్ రమేష్ నాయక్, గడ్డం కొమురయ్య యాదవ్, కుమ్మరి అశోక్, పెనుగొండ బాపు, బీరెల్లి మహేష్, దుంపల నవీన్, వెనుగంటి శశిధర్ రెడ్డి, మారుపాక రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, మే 12, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి గ్రామానికి చెందిన చీమల రమేష్ గుండెపోటుతో మరణించగ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పెద్ది లక్ష్మయ్య కూతురు మౌనికను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆదివారంపేట గ్రామంలో చీర్ల రాజిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారివెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, నాయకులు గాలి సదువలి, వూర వెంకటేశ్వర రావు, పంతకాని సదువలి, ఉప్పు సంతోష్, మానేం రాజబాపు, హనుమాల రమేష్, మేడిగడ్డ దుర్గారావు, పెద్ది లక్ష్మయ్య, పాగె సమ్మయ్య, దేవనాయక్, రాజకుమార్, మహేష్, కోట రమేష్, రత్న రమేష్ రెడ్డి, దుర్గం రాజేష్, ముంత బాపు, రాకేష్, తుంబర్ల రమణ, బోడ తిరుపతి, తుల్సేగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# సన్నబియ్యం కొంటాం..

## దళారుల నుంచి మహా డిమాండ్

## రేషన్ దుకాణాల వద్ద సందడి

## బియ్యంను ఇంటికి తీసుకెళ్తున్న లబ్ధిదారులు

( పరకాల ప్రభాత వార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రేషన్ దుకాణాలలో పేదలకు సన్నబియ్యంను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏప్రిల్ నుంచి ప్రారంభించారు. ఉగాది పండగ నుంచి ఈ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రస్తుతం అన్ని రేషన్ దుకాణాలలో పేదలకు సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నారు. రేషన్ దుకాణాలలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యానికి పేదల నుంచి అనూహ్య డిమాండ్ ఏర్పడింది. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం రేషన్ దుకాణాలకు వెళ్లి సన్నబియ్యం తీసుకెళ్తున్నారు. దీంతో అన్ని రేషన్ దుకాణాల వద్ద లబ్దిదారులతో సందడి వాతావరణం కనిపిస్తోంది. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత కూడా బాగుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. మరోవైపు రేషన్ దుకాణాలలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యంను లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసేందుకు దళారులు సైతం ఆసక్తి చూపుతున్నారు. అనేక రేషన్ దుకాణాల వద్ద దళారులు తిష్టవేసి లబ్దిదారులతో సన్నబియ్యంను విక్రయించాలని బేరాలు ప్రారంభించారు. కిలో సన్నబియ్యానికి రూ.25 వరకు ఇచ్చేందుకు దళారులు ముందుకు వస్తున్నారు. అయితే చాలా మంది లబ్దిదారులు మాత్రం రేషన్ దుకాణాలలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత బాగుండడంతో ఇంటికి తీసుకపోతున్నారు.చాలా మందికి ఉపాధిగా.. చాలాకాలంగా రేషన్ దుకాణాలలో పంపిణీ చేస్తున్న బియ్యం రీసైక్లింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. అనేక ముఠాలు ఈ దందాలో ఉన్నాయి. రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు పాల్పడుతున్న ముఠాలపై పోలీసులు అనేక కేసులు నమోదు చేసినా కూడా ఈ దందా ఆగడం లేదు. రేషన్ దుకాణాలలో ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యంను కిలో రూ.13 చొప్పున లబ్దిదారుల నుంచి దళారులు కొనుగోలు చేశారు. తిరిగి ఈ బియ్యంను బడా వ్యాపారులకు రూ.20కి విక్రయించారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్ చాలా మందికి ఉపాధిగా కూడా మారింది. ప్రస్తుతం రేషన్ దుకాణాలలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యానికి డిమాండ్ పెరగడంతో దళారులు ధరలు కూడా పెంచారు. కిలో సన్నబియ్యంను రూ.25 చొప్పున కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బహిరంగ మార్కెట్ లో సన్నబియ్యం కిలో రూ.45 వరకు ఉంది. ఈ కారణంగా రేషన్ బియ్యానికి అటు లబ్ధిదారులు..ఇటు దళారుల నుంచి మహాడిమాండ్ ఏర్పడింది.



# నగరానికి ప్రపంచం సుందరీమణుల రాక

**వేయి స్తంబాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు**

**వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు**

**వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సూచనలు చేసిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్**

ప్రభాతవార్త సుబేదారి:

హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్ర మాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

## ప్రజల నుంచి స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్ర మంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని కలెక్టర్ తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్

పరకాల మే 12 (ప్రభాత వార్త)

ప్రభుత్వం ఏ క్షణాన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించటం ఖాయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కొంత ఆలస్యం జరుగుతుందని ఆయన చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని గతంలో భూ ఆక్రమణలు అవకాశం ఉన్న ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చి జిల్లాకో మండలంలో పైలట్ ప్రాజెక్ట్ గా సాగిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను అభివృద్ధి పథాన నడిపించాలన్న పట్టుదలతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణా దేశంలో అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రంగా రూపొందటం ఖాయం అని అన్నారు. పరకాల నియోజకవర్గం లో మెగా టెక్స్ టైల్ పార్క్ తో ఎంతో మందికి ప్రతక్ష ్యంగా వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా కొంత సమయం పడుతుందని తెలిపారు.ప్రజా పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందటం ఖాయం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణను దేశంలో మొదట అమలు చేసింది తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణాలో చేసిన కులగణనను ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణనకు శ్రీకారం చుట్టిందని అన్నారు. భారతదేశం పై పాకిస్తాన్ ఎన్ని కవ్వింపులు చర్యలు చేపట్టిన భారత్ దే విజయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశానికి అండగా ముక్త కంఠంతో ప్రజలందరు సైన్యానికి అండగా నిలుద్దాం అని అన్నారు.



# కార్మికబంధు నాయిని నరసింహారెడ్డి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

మే 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు నాయిని నరసింహారెడ్డి జయంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. మొదట నాయిని నరసింహారెడ్డి చిత్రపటానికి ప్రభుత్వం మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు...కార్మికుల పక్షపాతి నర్సింహ రెడ్డి గారు అని కొనియాడారు. ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ వెంట నడిచిన నాయకుడు నర్సింహ రెడ్డి, కార్మిక లోకాన్ని ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడు నర్సింహ రెడ్డి అని అన్నారు. నాయిని నరసింహారెడ్డి స్మారకార్థం కార్మిక మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు సైతం గతంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడిన నాయకుడు నిజమైన కార్మిక నాయకుడు నాయిని నర్సింహ రెడ్డి అని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మైనార్టీ నాయకులు నయీముద్దీన్, నాయకులు పరశురాములు, నాయకులు రాజు, రాజ్ కుమార్, వెంకన్న, రమేష్, మహేష్, రఘు, శ్రీకాంత్, సృజన్, అనిల్, రామ్మూర్తి, వీరు, సంపత్, సారయ్య, దేవమ్మ, పాల్గొన్నారు.



# పొలాలలో ఉన్న డ్యామ్ కానాలను ముయ్యాలి

**మంత్రి సీతక్కకి పిఏసిఎస్ చైర్మన్ వినతిపత్రం అందజేత.**

**అధికారులు పరిశీలించాలని ఆదేశించిన మంత్రి సీతక్క.**

**2023 భారీ వర్షానికి అతలాకుతులమైన పసర, అభ్యుదయ కాలనీ, ప్రాజెక్ట్ నగర్.**

*గోవిందరావుపేట ప్రభాత వార్త,*

2023వ సంవత్సరం జూలై 27 తేదీన అతి భారీ వర్షం కురవడంతో గోవిందరావుపేట మండలం మొత్తం అతల కుతులమైంది. మండల వ్యాప్తంగా 66 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. 2008వ సంవత్సరంలో కాంట్రాక్టర్ నిరక్ష్య పనుల వలన గుండ్ల వాగు ప్రాజెక్ట్ తెగిపోయింది. భారీవరద వలన కర్లపల్లి, చంద్రు తండా, పొలాలు కొట్టుకుపోయాయి. అమృతండా( బ్రిడ్జి) సమీపంలో 15 ఎకరాల పొలాలు వాగులో కలిసిపోయింది. నేటికి వాగులాగనే ప్రవహిస్తుంది. రైతులు ఆ బాధతో ఇంకా కుదురుకోనేలేదు.అదేవిధంగా మొద్దులగూడెం, పసర, పొలాలలో మొత్తం ఇసుక మేటలు పెట్టాయి.గుండ్ల వాగు, ప్రాజెక్టు వరద, ఎర్రడాగు వరదల ఉధృతికి,పసర గుండ్ల వాగు బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయినది. ఎర్ర డాగ్ వాగు గుట్టల మించి భారీ వరద రావడం వలన, వాగులలోకి వెళ్లకుండా, వరద భారీగా పసర వైపు పొలాలలోకి మళ్ళింది.పొలాలలో ఉన్న చెక్ డ్యామ్, కింది కానాల తూములను మూసి వేయకపోవడంతో,2023 వ సంవత్సరం జూలై 27వ తేదీ రాత్రి రెండు గంటల సమయంలో, వాగుల వరద ఉధృతికి కానాల నుండి భారీగా వరద పసర రాంపూర్ పొలాల మీదుగా అభ్యుదయ కాలనీ, కర్షక్ సీడ్ మిల్ 163 వ జాతీయ రహదారి, రాంపూర్ బొడ్రాయి వీధిలలో భారీ వరద చుట్టుముట్టింది.ఆ సమయంలో మండల అధికారులకు చరవాణిలో విషయం తెలియజేయగా, వారు 163 జాతీయ రహదారి కర్షక్ సీడ్ మిల్ ప్రాంతానికి చేరుకోగా, వరద నిమిష నిమిషానికి సీడ్ మిల్ గడ్డ ప్రదేశానికి, వరద నీరు చేరడంతో,అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టాలనే ఆందోళన పరిస్థితిలో ఉన్నారు. ఆ సమయానికి,పసర ఎస్ ఐ కరుణాకర్ రావు పోలీస్ సిబ్బందితో కలిసి, జాతీయ రహదారి రాంపూర్ బొడ్రాయి పరిధిలోకి వచ్చేసరికి, ఆకస్మికంగా, ఒకేసారి( 8



)ఫీట్ల ఎత్తుతో వరద ఉధృతి ఎక్కువ కావడంతో,ఆ వరద ఉధృతిని గమనించి, వారి దగ్గర ఉన్న టార్చిలైట్ల సహాయంతో మేము మీ దగ్గరికి రాలేకపోతున్నాము. టార్చిలైట్ల ద్వారా బిల్డింగులు ఎక్కాలని పోలీసులు వరదలో చిక్కుకున్న బాధితులకు పలు సూచనలు సూచించారు. భారీ వర్షం వలన లక్నవరం చెరువు మత్తడి పోయడంతో, దయ్యాల వాగులోకి చిన్న చిన్న వాగల నుంచి భారీ వరద నీరు రావడంతో రంగాపూర్ ఇప్పలగడ్డ,రామపట్నం గ్రామాలు రెండు రోజులు జలదిగ్బంధంలో ఉన్నాయి. వాగులు పొంగి పొర్లడంతో,ప్రాజెక్ట్ నగర్ గ్రామానికి చెందిన కుటుంబం వరద తాకిడికి కొట్టుకుపోయింది.మృతదేహాలు రెండు మూడు రోజులు దాకా ఆచూకీ కనబడలేదు. ఆ తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలోపసర ఎర్రకుంట కట్ట తెగడం వలన వరద భారీగా వెళ్లడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కుంట కట్ట తెగక పోతే భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగేదని గ్రామస్తులు అనుకున్నారు. వరద వలన మూగ జీవాలు వరదలో కొట్టుక వెళ్లి, ముత్తాపూర్, మొట్లగూడెం వాగులలో మృత్యువాత పడ్డాయి. కొన్ని మూగజీవాలు మేడారం జంపన్న వాగు వరదలో కొట్టుకెళ్ళాయి.వరద తాకిడి వలన పసర ప్రజలు అతలకుతలమయ్యారు.అదేవిధంగా ఆనాటి కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఆదేశాల మేరకు తాహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్పీ గౌస్ అలం సూచనల మేరకు పసర సీఐ శంకర్, ఎస్సై కరుణాకర్ రావు , ఆధ్వర్యంలో ఒంపు ఉన్న గ్రామాలలోకి వెళ్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు పలు సూచనలు జారీ చేశారు. 27వ తేదీ 66 సెంటీమీటర్ల భారీ వర్షం వలన మండలంలో ఉన్న పలు గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. గోవిందరావుపేట ఎస్సీ కాలనీ, పసర ఎస్సీ కాలనీ, ఎటువంటి ప్రాణహాన్ని కలగకుండా సమీప హైస్కూల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టారు. పసర 163 వ జాతీయ రహదారి పి ఎస్ ఆర్ ఫంక్షనల్ ఎదురుగా మూడు కుటుంబాలు జలదిగ్గుంధంలో చిక్కుకున్నాయి. చుట్టుపక్కల ఉన్నవారు ఎస్సై కి సమాచారం ఇవ్వగా, ఎస్సై కరుణాకర్ రావు రాజుల్ కాలనీ గ్రామస్తులతో చరవాణిలో మాట్లాడారు. రాజుల్ కాలనీ యువత తాళ్ల సహాయంతో వరదలో చిక్కుకున్న కుటుంబాలను రాజీవ్ కాలనీ గడ్డకు తరలించారు. పై వరద ఉధృతి ఎక్కువగా ఉండడం వలన, గుండ్ల వాగు, ఎర్రడాగు గుట్టల మీది నుండి భారీ వర్షం వలన ఈదర గాలులకు పెద్దపెద్ద వృక్షాలు నేలకొరిగాయి. ఆ వృక్షాలు అడవిలో నుంచి పొలాల మీదుగా, ఆ వృక్షాలు చీకటి సమయంలో మెరుపులు మెరిసినప్పుడే ఆ వృక్షాలు కనపడుతున్నాయి. జాతీయ రహదారి వరద ఉధృతికి, అభ్యుదయ కాలనీ,కల్వర్టు మూడు కాణాలను భారీ వృక్షాలు మూసి వేయడంతో, ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫరం వరద ఉధృతి ఎక్కువై వృక్షాలు కొట్టడంతో, జాతీయ రహదారి రోడ్డు అవతలికి విద్యుత్ ట్రాన్స్ఫరం కొట్టుకెళ్లింది. గుండ్ల వాగు,ప్రాజెక్ట్ నుండి గుండ్ల వాగు ప్రక్కనున్న పొలాలలో విద్యుత్ స్తంభాలు అంచనాకు మించి నేలకొరిగాయి. ఆ వర్షం వలన గుండ్ల వాగు, ప్రాజెక్ట్ నుండి మేడారం వరకు పరిధిలో ఉన్న రైతులు ఇసుక మేటలు పెట్టడంతో రైతులు ఇంకా కోలుకోలేదు. కొన్ని కొన్ని ట్రాన్స్ఫర్లు వాగు సమీపాన ఉన్నటువంటి, వాగులలో, పొలాలలో ఇసుక మేటలు పెట్టడం వలన ట్రాన్స్ఫర్ లు రైతులు మరమ్మతులు చేసుకున్న సమయంలో కొన్ని ట్రాన్స్ఫరములు దొరికాయి. వందకు మించే విద్యుత్ ట్రాన్స్ఫరాలు వాగులో కొట్టి కెళ్ళాయని విద్యుత్ అధికారులు తెలిపారు. ఆ భారీ వర్షం వలన విద్యుత్ శాఖకు భారీ నష్టం జరిగిందని విద్యుత్ అధికారులు తెలిపారు. భారీ వర్షానికి మండలం అతలకుతలం అయిందని, మండల పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆనాటి ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె వెంటనే మండలానికి చేరుకుని,భారీ వర్షం వలన ఇండల్లోకి నీరు చేరడం పసర అభ్యుదయ కాలనీ లోకి, మొదటిసారి అని, పూరి గుడిసెలు నేలమట్టం అయ్యాయని,చాలా కుటుంబాలు వరద తాకిడికి గురయ్యాయని ఆమె అన్నారు. ఆమె వెంటనే మండల వ్యాప్తంగా అధికారులతోసర్వే చేయించి ప్రతి కుటుంబానికి నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు.( డ్యాం) పంట కాల్వ ఖానాలు ఎప్పటికైనా భారీ నష్టం జరుగుతుందని, ముందస్తుగా ఎప్పటికైనా ఇది ప్రమాదమే అని, ఈనెల తొమ్మిదవ తేదీన,గ్రామస్తుల సహకారంతో,పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మంత్రి సీతక్కకి వినతిపత్రం అందజేశారు. డ్యాం వలన ప్రమాదం ఉందని, మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. వెంటనే మంత్రి స్పందించి, జిల్లా కలెక్టర్ కి, ఉన్నత అధికారులు, పరిస్థితులను పరిశీలించి వెంటనే నివేదిక అందించాలని, అధికారులకు సూచనలు జారీ చేశారని ఎల్లారెడ్డి తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

# ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘు

*ములుగు, మే 12, ప్రభాతవార్త :*

హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల లోని నియోజకవర్గ కన్వీనర్ల ఎంపిక కోసం హైదరాబాదులోనీ స్వర్ణలోక్ కాంప్లెక్స్ లోని పీపుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో 33 జిల్లాల లోని నియోజకవర్గాల కన్వీనర్లు ఎంపిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు సి. హెచ్ అయిలయ్య అధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు డా.జే.బీ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ 33 జిల్లాల లోని నియోజకవర్గ కన్వీనర్ల కు నియామక పత్రాలు అందజేసి వారిని గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీలను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ఈ కమిటీలు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘు ని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. నాకు రాష్ట్ర కమిటీ ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు డా. జే.బీ రాజు కి మరియు రాష్ట్ర



అధ్యక్షులు సి.హెచ్ అయిలయ్య కి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు కి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మిద్దెపాక ఎల్లయ్య కి ములుగు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి కి మరియు రాష్ట్ర ప్రచారకార్యదర్శి దికొండ కాంతారావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి జనగాం రవీందర్, దులగొండ సాంబశివరావు,గంగిలి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వడ దెబ్బ బారిన పడొద్దు

**ప్రభుత్వ పథకాలపై కళాకారుల కళాజాత**

*ములుగు, మే 12, ప్రభాతవార్త :*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలు అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కోఆర్డినేటర్ ఈర్ల సాగర్ కళాబృందం కళాజాత నిర్వహించారు. సోమవారం మల్లంపల్లి మండలం భూపాల్ నగర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి ్ర, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి, గృహ జ్యోతి, రైతు భరోసా పథకాలపై మరియు వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కళాజాత నిర్వహించి తమ ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ఎండి రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్ గోల్కొండ బుచ్చన్న అమ్మ పాట తిరుపతి బోడా కిషన్ కనకం రాజేందర్ రామంచ సురేష్ రేల కుమార్ భాస్కర్ నరేష్ దీపక్ శ్రీలత శోభ, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్**

*ములుగు, మే 12, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో..... సాంఘీక సంస్కర్త, బీసీ కులాల స్ఫూర్తి ప్రధాత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు "మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ" ఏర్పాటుకు ములుగు జిల్లా కేంద్రంలోఖిని ఏదైనా ఒక కూడలిలో గాని, ప్రముఖ ప్రదేశంఖిలో గాని స్థలాన్ని కేటాయించాలని, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ఖికు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు కొగిల మహేష్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకులు అకుతోట చంద్రమోళి, నవీన్, వడ్రంగి సంఘం నాయకులు చంద్రమోళి, యాదవ సంఘం నాయకులు గొర్రె సమ్మయ్య, నాయిని బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నం మోహన్ కుమార్, జాగృతి వెంకటాపూర్ మండల అధికార ప్రతినిధి ముడిగే రాజుకుమార్, లక్మిదేవిపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# సాగులో ఉన్న పోడు భూములకు బోర్లు వేసుకునేందుకు అనుమతివ్వాలి

**ఐపిడీపలోపలుమార్లు వినతులు**

**సమర్పించిన ఫలితం లేదు**

**తెలంగాణ ఆదివాసి గిరిజన**

**సంఘం జిల్లా అధ్యక్షులు చిరంజీవి**

ప్రభాతవార్త ఏటూరు నాగారం :




హక్కు పత్రాలు కలిగి వుండి సాగులో ఉన్న పోడు భూములలో బోరు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన. సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా కు సోమవారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు. రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి చిరంజీవి. జేజరి దామోదర్ లు మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లగా పోడుకొట్టుకొని సాగు చేస్తూ హక్కు పత్రాలు కలిగి ఉన్నప్పటికీ, పోడు భూములకు నీటి వసతి లేక,కేవలం వర్షాధారం మీద ఆధారపడి వ్యవసాయాలు చేస్తూ సరైన దిగుబడిలు రాక పోడు రైతులు నష్టపోతున్నారని, పోడు సాగు రైతులు పలుదపాలుగా ఐటిడిఏ ద్వారా గిరి వికాస బోర్లు వేసి నీటి వసతి కల్పించాలని ఐటీడీప లో దరఖాస్తులు చేసినప్పటికీ ఫలితం లేదని, రైతులే సొంత ఖర్చులతో భూములలో బోర్ వేసుకుందామని సిద్ధపడినప్పటికీ ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతూ పోడు సాగుదారులను బోర్ వేసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న పోడుభూములలో బోర్లు వేసుకోకుండా అడ్డుపడుతున్న ఫారెస్ట్ అధికారుల ఆగడాలను అరికట్టి బోర్లు వేసుకునేందుకు రైతులకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులుపాల్గొన్నారు

# నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

**ఎరుకల ఆత్మగౌరవం కోసమే వచ్చా**

**కేసీఆర్ నేతృత్వంలో పేదలకు**

**సంక్షేమ ఫలాలు**

**తెలంగాణ జాగృతి రాష్ట్ర**

**అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**నాంచారమ్మకు ప్రత్యేక పూజలు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని రామానుజాపూర్ లో జరిగే నాంచారమ్మ జాతరకు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ముందుగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రామానుజాపూర్ గ్రామంలో జరిగే నాంచారమ్మ జాతరకు పాల్గొని ఎరుకల ఆత్మగౌరవం కోసమే హైదరాబాద్ నుంచి ఇంత దూరం వచ్చానని, నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని, మరింత రెట్టింపు ఉత్సాహంతో ఉత్సవాలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కవిత అన్నారు. సోమవారం పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో ఎరుకల సంఘం నాయకులు టిఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల కవితకు సాదరంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం కవిత మాట్లాడారు.. ఎరుకల ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం, మన సంస్కృతి ఇది అని చెప్పుకోవడం కోసం ఇవాళ ఇక్కడి కార్యక్రమం జరుగుతుందన్నారు. సంస్కృతిని రక్షి ంచుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వం కూడా చేయూతనందించాలని కోరారు. ములుగు నుంచి మంత్రి సీతక్క ఉన్నారు కాబట్టి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా కోరుతునాన్నని అన్నారు. ఇది వరకు చందులాల్, సత్యవతి రాథోడ్ పనిచేసినప్పుడు అందరు కూడా శ్రద్ధ పెట్టి ఈ ఉత్సవాలకు చేయూత అందించారని అన్నారు. ఎరుకల కులస్తులు వెనుకబడి ఉన్నారని, వీరికి ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి అనేక కార్యక్రమాలు ఇది వరకు పెద్దలు కేసీఆర్ నేతృత్వంలో చేపట్టడం జరిగిందనీ, ఎరుకల ఎంటర్ప్రియన్స్ స్క్రీన్ స్కీమ్ అని చెప్పి చాలా పెద్ద ఎత్తున ఎరుకల నుంచి పారిశ్రామికవేత్తలు రావాలని చెప్పి కేసీఆర్ ఆలోచన విధానంతోనే మంచి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అటువంటి కార్యక్రమాలు ఏ పార్టీ అధికారంలో ఉన్నాసరే కమ్యూనిటీస్ డెవలప్మెంట్ ఆగకుండా ప్రభుత్వాలు పనిచేయాలని రిక్వెస్ట్ చేస్తున్నానన్నారు. ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఇలాగే జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బారాస ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ జెడ్పీటీసీ రుద్రమదేవి అశోక్, మల్క రమేష్, ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాటి రవి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, నాయకులు ఆనంద్, కేంసారం నాగులు, సురేష్, రవి, నరేష్, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి నాయకులు పల్లకొండ భాస్కర్, పాలకుర్తి సురేష్, కేతిరి సారయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి జాతరకు వచ్చా

**మంత్రి సీతక్క సహకారంతో**

**నాంచారమ్మ ఆలయాన్ని**

**అభివృద్ధి చేస్తా**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**

**నాంచారమ్మకు ప్రత్యేక పూజలు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మొదటిసారి ఎన్నికలకు ముందు నాంచారమ్మ జాతరకు వచ్చానని, నాంచారమ్మ ఆశీస్సులతో గెలిచాక రెండోసారి వచ్చానని, వరుసగా మూడో ఏడాది నాంచారమ్మను దర్శించుకుంటున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని రామాంజాపూర్ నాంచారమ్మ జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం సత్యనారాయణరావు మాట్లాడారు.. నాంచారమ్మ తల్లి ఎరుకల జాతికే కాకుండా యావత్తు ప్రజలందరి కూడా ఆశీస్సులు అందిస్తుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అదిలాబాద్ లో కొన్ని అభివృద్ధి పనుల ప్రారంభానికి వెళ్లారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పురాతనమైనటువంటి దేవాలయాలకు ఊతమిచ్చే విధంగా పనిచేస్తుందన్నారు. నాంచారమ్మ దేవాలయం అభివృద్ధి చేసేటువంటి శక్తిని ఇంకా మాకు ఇవ్వాలని, అదేవిధంగా నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలు కూడా సుఖ సంతోషాలతో ఉండే విధంగా తల్లి ఆశీస్సులు ఉండాలని నేను మనస్పూర్తిగా కోరుతున్నానని అన్నారు. ఎరుకల సంఘం భూపాలపల్లి నాయకుడు కేతిరి సుభాష్, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, నాయకులు పల్లకొండ భాస్కర్, బైరెడ్డి భగవాన్ రెడ్డి, బుర్ర సమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు**

ములుగు, మే 12, ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసిపరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాత వార్త కథనానికి స్పందన.

**త్వరలో కల్వర్టుకు మరమ్మతులు**

గోవిందరావుపేట ప్రభాత వార్త,

గత నెల 30వ తేదీన ప్రభాత వార్తా పత్రికలో "మృతుకుహరంగా కల్వర్టులు" అని ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. పసర 163 వ జాతీయ రహదారి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా కల్వర్టు, మృత్యు కుహరంగా కల్వర్టు లు ప్రమాదకరంగా ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయనే అంశం గుర్తించిన జిల్లా అధికారులు దృష్టిసారించారు. నేషనల్ సబ్ డివిజన్ అధికారి కుమారస్వామి వార్తాపత్రికలో వచ్చిన వార్త వాస్తవమేనని, కల్వర్ట్ ప్రమాదకరంగా ఉందని, మా పరిధిలో నిధులు లేవని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. కలెక్టర్ సహాయ నిధిలో నుంచి, నిధులు ఇవ్వాలని కలెక్టర్ కి రిక్వెస్ట్ లెటర్ పెట్టామని, నిధులు వచ్చిన వెంటనే కల్వర్టు మరమ్మతులు చేస్తామని కుమారస్వామి తెలిపారు.

# లక్ష్మినర్సింస్వామికళ్యాణం,,,, ఎంతోకమనీయం,,!

తాడ్వాయి ప్రభాతవార్త మే 12



లక్షి ్మ నర్సింహ స్వామి కళ్యాణం ఎంతో కమనీయంగా జరిగింది మూడు రోజుల పాటుజసిగే ఈ ఉత్సవాలు సోమవారం దేవుడి పెల్లితో ప్రారంభమయ్యాయి. ఈరోజు రాత్రికి గ్రామంలో దొంగల దోపుడు ఉంటుంది. మూడొరోజు వసంతోత్సవం ఉంటుంది. బంజర ఎల్లాపురం సమీపంలోని నర్సింహుల గుట్టపై అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఎండతీవ్రత బాగా ఉన్నప్పటికి గంగారం ఇమ్మడిగూడెం, అన్నారు, తాడ్వాయి, నర్సాపురం గ్రామాల ప్రజలు తరలివెల్లారు. గంగారం నుంచి భాజాభజంత్రిలతో కదిలివెల్లారు. లక్షి ్మనర్సింహస్వామి పెల్లికి నర్సింహుల గుట్టను అంగరంగ వైభవంగా అలంకసించారు. స్వామివారికి నూతనవస్త్రాలను అలంకరించి ముస్తాబుచేశారు. గంగారం గ్రామం నుంచి తరలివెల్లిన పెల్లింటివాల్లు నర్సింహస్వామితో చెంచు లక్షి ్మ, ,ఆదిలక్షి ్మలను కళ్యాణ పరిణయం ఆడుతారు. మద్యహ్నాం స్వామివారికి కళ్యాణం అంగరంగ వైభంగా జరిగంది. అనంతరం మహ ఉత్సవాలు రెండురోజుల పాటునిర్వహించెదరు. గౌరబొయిన నరయ్య కుటుంబం స్వామివారి కల్యాణం పెద్దగా నిలబడ్డారు మహిళలు మగవృళ్లు పిల్లలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ఏకం కావాలి

**-మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్**

నల్లబెల్లి, మే 12, ప్రభాతవార్త



ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ఏకం కావాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. మెపా నల్లబెల్లి మండల నూతన కమిటీ ఎన్నిక నియామక పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్‌కు అందజేశారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మెపా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమావేశ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లు పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని, ముదిరాజ్ ఎల్‌ఏ పార్టీ సిద్ధాంతాలు వేరైనా జాతి సిద్ధాంతాల కోసం ముందుకు రావాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు విద్య, ఉద్యోగ సాధికారత కోసం కృషి చేయాలని, వాణిజ్య వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని అప్పుడే రాజకీయంగా రాణించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని అందుకు నల్లబెల్లి ముదిరాజ్‌లు ముందకు రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పొలుదాసరి రాము, డివిజన్ నాయకులు తాడబోయిన స్వామినాథన్, ముదిరాజ్‌లు సంయుక్తంగా మాట్లాడారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోనెల నరహరి, అధ్యక్షులుగా గూబ రాజు, ప్రధాన కార్యదర్శిగా నీలం సుధాకర్, ఉపాధ్యక్షులుగా పెండ్యాల శ్రీనివాస్, బొజ్జ ధర్మరాజు, అల్లె రజినీకాంత్, కార్యదర్శులు సిద్ధ సాంబయ్య, పెండ్యాల సుధాకర్, కోశాధికారిగా నూనె రాజేందర్, కార్యవర్గ సభ్యులు ఓరుగంటి రాజు, జెట్టి సాంబయ్య, దొంతినేని యాకయ్య, పోలుదాసరి రాజు, జక్కుల శ్రీనులను ఎన్నుకున్నారు.

## పెద్ది పట్టుదలతోనే వంతెనల నిర్మాణం

**-బాల్నె వెంకన్న**

చెన్నారావుపేట, మే 12, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టుదల, కృషి మూలంగానే మండలంలో వాగులపై వంతెనల నిర్మాణాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట గ్రామ సమీపంలోని పాఖాల మున్నేరు వాగును సోమవారం సందర్శించారు. ఇక్కడ చేపట్టిన చెక్ డ్యామ్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కల నెరవేరుతున్న సమయం వచ్చిందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే పెద్ది ఆయన మూలంగానే చెన్నారావుపేట సమీపంలో రూ.18కోట్ల 78లక్షలతో చెక్‌డ్యామ్ వంతెన అలాగే తిమ్మరాయినిపహాడ్ రంగాపురం మధ్యలో రూపాయలు ఏడు కోట్లతో వంతెన బోజర్వు ధర్మారావుపేట మధ్యలో పాఖాల మున్నేరువాగుపై రూ.ఏడు కోట్లతో మరో వంతెన మంజూరి చేయించిన ఘనత సుదర్శన్‌రెడ్డిదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరి అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మాణం చేయడం ఆలస్యం అవుతుందన్నారు. ఈ ప్రాంత రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మాజీ ఎమ్మెల్యే నాటి ముఖ్యమంత్రితో చర్చించి మంజూరి చేయించాడన్నారు. ఎప్పటికైనా ఖానాపురం, చెన్నారావుపేట మండలాల ప్రజలు మాజీ ఎమ్మెల్యేకు రుణపడి ఉంటారన్నారు. ఇవేకాకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత పథకాలను పూర్తి చేసి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని తాము ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల యువనేత కంది కృష్ణచైతన్యరెడ్డి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, ఎండి రఫి, కందకట్ల సాంబయ్య, కొండవీటి ప్రదీప్‌కుమార్, ఎంఎ.గఫర్, మూడు రమేష్, బోడ మురళినాయక్, ములుక సాంబయ్య, కిష్టయ్య, భూక్య కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుష్కరాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

కాళేశ్వరం, మే 12, ప్రభాతవార్త

ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర ఘాట్ల సందర్శనతో పాటు పోలీసు భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్, ఆంధ్రప్రదేశ్, అలాగే వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, పేర్కొన్నారు. సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర చత్తీస్గడ్ పోలీసులతో సమన్వయంతో పనిచేస్తున్నామని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో పకడ్బందీ భద్రతా చర్యలను చేపట్టామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా మల్టీ జోన్ 1 నుంచి సుమారు 3500 మంది పోలీసు అధికారులు, సిబ్బంది మూడు షిఫ్ట్ ల్లో విధులు నిర్వర్తించనున్నారని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్



సమస్య లేకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ చేస్తామన్నారు. 200 సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానించామని ఎస్పీ వెల్లడించారు. తద్వారా ట్రాఫిక్, శాంతి భద్రతలను 24 గంటలు పర్యవేక్షి స్తామన్నారు.అలాగే పుష్కరాలకు తరలి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ స్థలాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.వాహనాలు నిలపడానికి మొత్తం 14 పార్కింగ్ స్థలాలు,7 హోల్డింగ్ పాయింట్స్ సంసిద్ధంగా ఉన్నాయన్నారు. ఏవైనా కారణాలతో వాహనాలు రోడ్డుమధ్యలో నిలిచిపోతే తొలగించేందుకు క్రేన్లు, టోవింగ్ వాహనాలు, జేసీబీలను సిద్ధంగా ఉన్నాయని, మరోవైపు పుష్కరాలలో దొంగతనాలు నివారణకు క్రైమ్ పోలీసులు పనిచేస్తారని అలాగే పాత నేరస్థులపై నిఘా వేసి ఉంచామని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ కోసం ప్రత్యేక మహిళా పోలీసు విభాగంతో పాటు, షి టీమ్ లు పనిచేస్తాయని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. అంతే కాకుండా హైదరాబాద్ వరంగల్ నుంచి వచ్చే వాహనాలు కాటారం నుండి పలుగుల ఎక్స్ రోడ్ మీదుగా కాళేశ్వరం చేరుకోవాలని, కరీంనగర్ నుంచి వచ్చే వాహనాలు మంథని, గంగారం ఎక్స్ రోడ్ , పలుగుల ఎక్స్ రోడ్ మీదుగా కాళేశ్వరం రావాలని, అలాగే, మహారాష్ట్ర చత్తీస్గడ్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల నుంచి వచ్చే వాహనాలు సిరోంచ ఇంటర్ స్టేట్ బ్రిడ్జి నుంచి కాళేశ్వరం చేరుకోవాలని, భక్తుల సౌకర్యార్థం ఫ్రీ సెటిల్ బస్ లు నడపనున్నారని, ఘాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఎన్ డిఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి, రెస్క్యూ టీంలు , పోలీసులు పనిచేస్తారని ఎస్పీ అన్నారు.భక్తుల క్షేమమే జిల్లా పోలీసుల అభిమతమని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కిరణ్ ఖరే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం, భూపాలపల్లి, వర్టికల్ డిఎస్పిలు రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, నారాయణ నాయక్, మాహదేవ్పూర్, కాటారం సిఐ లు రామచందర్ రావు, నాగార్జున రావు, నరేశ్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇళ్ల మంజూరిలో అవినీతి బాగోతం

**ఇళ్ల మంజూరులో ఎవరివాట ఎంత..?**

**ప్రశ్నించేవారే మోసాలు చేస్తే ఎలా..!**

చిన్నగూడూరు,మే12,ప్రభాతవార్త

నాయకత్వం మారినా, ప్రభుత్వాలు మారినా పేదప్రజల బ్రతుకులు మాత్రం మారలేదు. అదే ఇరకాటం.. అదే లంచగొండి తనం.. అదే లోసగులు. పేదవారి అవసరాన్ని ఆసరాగా తీసుకొని రాజకీయ నాయకులు, ప్రశ్నించే గొంతుకలు తమ చేతి చలువతో అందినకాడికి దండుకొని పేదవారికి నిలువనీడ కూడా లేకుండా చేసిన పాపం ఎవరిది. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలకేంద్రంలో గత ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంతో ఇకనైనా పూరిగుడిసెలు, పెంకుటిల్లులో నివాసం ఉంటున్న ప్రతి పేదవాడు తమ సొంతింటి కల నెరవేరుతుందని ఆశపడ్డారు. ఇదే అదునుగా మాయ, మోసం తెలియని అమాయక ప్రజలను



వారి అశక్తతను అసరాగా చేసుకొని ఇండ్లు ఇప్పిస్తామని నాటి రాజకీయ నాయకులు, కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేశారు. కొంతమంది నిరుపేదలు కాయాకష్టం చేయగా వచ్చిన డబ్బులను వారి చేతుల్లో పెట్టి వెయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు బదలాయిస్తున్నారనే ఆరోపణలు రావడంతో లబ్ధిదారులంతా కలసి ఇక ఇప్పుడు మాకు ఇళ్లు రాకపోతే ఎప్పటికీ రావనే ఆపోహతో ఇటీవల డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి ప్రవేశించారు. స్థానిక తహశీల్దారు పిర్యాదుతో సదరు వ్యక్తులపై చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వీరిలో పలువురికి రిమాండ్ విదించగా మిగతా వ్యక్తులు తమ పలుకుబడితో దర్జాగా తిరుగుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ వరుస పరిణామాలతో ఇండ్లు ఎమో గాని కట్టిన డబ్బులు వస్తాయో రావో అనే దీనస్థితిలో ఎవరికి చెప్పాలో అర్థంకాక బాధితులు ఆందోళన చెందుతున్నారు. గత బిఆర్ఎస్ హాయంలో అందినకాడికి దొచుకున్న వారిలో ఎవరి వాటా ఎంత అన్ని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ అవినీతి బాగోతంలో మండలంలోని పెద్ద తలకాయలు కూడా ఉన్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. గ్రామ ప్రజలకు ఇదోక గుణపాఠంగా మారి దళారుల చేతిలో మోసపోకుండా తమ స్వీయ విచక్షణతో కలిసికట్టుగా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేందుకు పోరాడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి తిరుకళ్యాణం

**కళ్యాణానికి పోటెత్తిన**

నర్సింహులపేట ప్రభాతవార్త12..,:

మండల కేంద్రంలోని అతి పురాతన దేవాలయంగా పేరుగాంచిన కపిలగిరి కొండపై వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ శ్రీనరసింహ స్వామి తిరు కళ్యాణోత్సవం చెంచులక్ష్మి శ్రీ, ఆదిలక్ష్మి శ్రీ,అమ్మవార్లతో సోమవారం రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది.స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు తొలుత ఆలయంలో ఉత్సవ విగ్రహాలను ప్రధాన అర్చకులు కుమారాచార్యులు, సముద్రాల నరసింహచార్యులు, శ్రీనివాసచార్యులు,రాగి ఏకాంబరం చారిల ఆధ్వర్యంలో అగ్ని ప్రతిష్ట,మూలమంత్ర హోవవచనంతో పూజలు ప్రారంభించిన అనంతరం ఆలయ నిర్వాహకులు నూకల గౌతంరెడ్డి,శ్రీ యోగానంద లక్ష్మి శ్రీ నరసింహ స్వామి సేవా సమిత ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై పల్లకిలో ఊరేగించి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 9 గంటలకు పూలతో అలంకరించిన మండపంపై స్వామివారి చెంచులక్ష్మి శ్రీ,ఆదిలక్ష్మి శ్రీ అమ్మ వార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ కళ్యాణ మండపం పైకి తీసుకువచ్చి కళ్యాణ తంతు కార్యక్రమం నిర్వహించారు.శాశ్వత కళ్యాణ దాతలు నూకల గౌతంరెడ్డి, చెన్నూరి శంకర్ రెడ్డి,మంచినీళ్ల రజితా రవీందర్ రెడ్డి,నాయిని హరీష్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వీరందరూ పూస్తె మెట్టెలు,పట్టు వస్త్రాలు స్వామి వారికి సమర్పించారు.అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి శ్రీ,చెంచులక్ష్మి శ్రీ నరసింహ స్వామికి పాణి గ్రహణం(జీలకర్ర బెల్లం) కార్యక్రమం నిర్వహించారు.కాగా అనంతరం మాంగల్య ధారణ గావించారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా సమితి సభ్యులు బండి రమేష్, ఎరనాగి కిషోర్ కుమార్, వీరేష్, పట్నూరు ప్రేమ్ కుమార్, సమ్మెట ప్రభాకర్ ,దాసరోజు శేషు కుమార్,ఇమ్మడి నవేష్, హనుమండ్ల వెంకట్ రెడ్డి, యాకయ్య తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకులు

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, మే 12, ప్రభాతవార్త*

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్రియాశీలకులని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున గీసుగొండ, సంగెం మండలాలు, మరియు కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక ముఖ్య సమావేశం గీసుగొండ మండల పరిధిలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, పిసిసి పరిశీలకులుగా ఎమ్మెల్సీ ఎండి. అమీర్‌అలీఖాన్, పిసిసి అబ్జర్వర్ రవిచంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి రేవూరి ప్రకాష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలాగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు కార్యకర్తలు, సమిష్టిగా పనిచేయాలని కాంగ్రెస్ బలోపేతానికి సీనియర్ నాయకుల ఆలోచన విధానాన్ని అనుసరించి పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలమైన మండలం గత పూర్వంలో గీసుగొండ మండలం కంచుకోటగా ఉండేదని అన్నారు. ఒకప్పుడు బలహీనంగా ఉన్న సంగెం మండలం ఇప్పుడు నేటి పరిస్థితుల్లో బలమైన మండలంగా ఎదిగిందన్నారు. త్వరలో జరుగబోయే సంస్థాగత పార్టీ కమిటీల ఎన్నికలు మంచి నాయకత్వాన్ని బలపర్చుకొని పార్టీని బలోపేతం చేస్తూ గ్రామాల్లో సమిష్టిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కమిటి ఎన్నికలు ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఈ ఎన్నికల సమయంలో సీనియర్ నాయకుల యొక్క వారి ఆలోచన విధానాన్ని తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి ఆలోచన మేరకే గ్రామాల్లో పార్టీని పటిష్టత పరిచి పార్టీకి అంకితమై పూర్తి స్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన నాయకులు ముందుకు రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన ప్రజాప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలనే బాధ్యతాయుతంగా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో, పట్టణాల్లో కాని డివిజన్లలో కాని గ్రూపులు పెట్టవద్దని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని రాభోయే స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి స్థానాలను గెలిపించుకోవాల్సిన బాధ్యత కర్తవ్యం ప్రతి కార్యకర్త మీద ఉందని ఆయన అన్నారు. గతం నుండి పార్టీ మారకుండా ఉన్న సీనియర్ నాయకులకు పార్టీలో కష్టపడ్డ వారికి, మండల డివిజన్ అధ్యక్షులకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో మంజూరైన ఇండ్ల విషయంలో ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంతో నిరుపేదలకు ఎంపిక చేసి పై అధికారులకు పంపివ్వాలని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యకర్తలకు కానీ, లీడర్లకు గాని ఇండ్లు అందించకుండా నిరుపేదలకు ఇవ్వాలని ఆయన తెలిపారు. రెండో దశలో ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేదలకు ఇండ్లు తప్పకుండా ఇవ్వడం జరుగుతుందని, ఎలాంటి నిరాశ నిస్పృహకు లోనుకాకూడదని ఆయన తెలిపారు. ఇల్లు కట్టుకునే ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని ఎవరికైతే ఇండ్లు రాలేదో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగాం రమేష్, ఎనుమాముల వ్యవసాయ డైరెక్టర్లు ఆకుల రుద్రప్రసాద్, అచ్చనాగరాజు, చాడ కొమురారెడ్డి, సంగెం మండల మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, గీసుగొండ మండల ఎంపిపి బొమ్మగాని సౌజన్య, నాయకులు కందకట్ల నరహరి, పులి సాంబయ్యగౌడ్, జగన్నాథచారి, జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, కొండేటి కొమురారెడ్డి, సంగెం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, తీగరాజుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు



కందికొండ వెంకన్న, ఇటుకాల సుమన్, మైనాల రవీందర్, మాజీ జడ్పిటిసి గుగులోతు వీరమ్మ, కాంగ్రెస్ మహిళా మండల నాయకురాలు అప్పాల కవిత, సంధ్యారెడ్డి, ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

## - హాజరైన ఫార్మసీ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*

ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాల వల్భాపూర్ ఎల్కతుర్తి మండలం హనుమకొండ జిల్లాలో బుద్ధ పూర్ణిమ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆచార్య సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ కాకతీయ యూనివర్సిటీ పాల్గొని బుద్ధుని చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించి, విద్యార్థిని విద్యార్థులను బోధన బోధనేతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. గౌతమ బుద్ధుడు విశ్వ మానవాళికి ప్రేమతత్వమును, సహనము, అహింస, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా ఆచరణీయము అని తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి యొక్క విద్యా విధానాన్ని అలవర్చుకొని బుద్ధుని ప్రవచనాలను ఆచరించాలని తెలిపారు. అంతేకాకుండా ఇతరులకు సాధ్యమైనంత వరకు సాయం చేయండి అలా కాకపోతే కనీసం వారికి హాని చేయకుండా ఉండండి. జీవకోటికి ప్రేమతత్వాన్ని బోధించిన బుద్ధుని జన్మదినంను ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాలలో జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆచార్య సమ్మయ్య తెలిపారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు పాటించవలసినది ఏమనగా కోరికలకు దూరంగా ఉండాలని, ఆ కోరిక ద్వారా కలిగే కోరికలే దుఃఖమునకు కారణం అవుతాయని, వృద్ధాప్యము మరియు చావు తథ్యం, సత్యం అలాంటప్పుడు స్వార్థపూరిత జీవన విధానానికి స్వస్తి చెప్పి, సత్య అన్వేషణ సత్యమార్గంలో నడవాలని, నిన్ను వలె ఇతరులను కూడా ప్రేమించమని సత్యము, ధర్మము, న్యాయమునకు, కట్టుబడి ఉండాలని, ప్రతిదీ అన్వేషించి మరియు దానిపై సొంత రీసెర్చ్ చేసి ఏది సత్యమో ఏది అసత్యము, ఏది ధర్మము, ఏది అధర్మము అనేది గ్రహించి, ఇతరులు చెప్పింది నమ్మకుండా, సొంత ఆలోచనను, సొంత బుద్ధిని ఉపయోగించి అన్ని మతాలకు మరియు అన్ని కులాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, మనిషిని, మనిషి వలె ప్రేమించుమని, సత్యమార్గంలో అందరూ విద్యార్థిని విద్యార్థులు నడవాలని, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందరూ విద్యార్థిని విద్యార్థులు గౌతమ బుద్ధుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ చదవాలని వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడిచి సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని తెలుపుతూ అందరికీ బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో ఎస్ఆర్ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆగయ్య గౌడు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కర్నాకర్ రెడ్డి, హెచ్ఓడి పరమేశ్వర్ మరియు ఇతర బోధన, బోధన నేతర సిబ్బంది పాల్గొన్నారు.






# నిద్రమత్తులో పర్వతగిరి విద్యుత్ శాఖ

*పర్వతగిరి, మే 12, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలో సబ్ స్టేషన్ నుండి వెళ్లే రెడ్లవాడ ఫీడర్ కింద ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ చాలా సమస్యగా ఉంది. గతంలో విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని మండల కేంద్రానికి చెదిన రైతు పోకల కొమురయ్య ఆరోపిస్తున్నారు. సమస్య ఏమిటంటే సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినచో దానికి రిప్లేస్మెంట్ లేదని ఒకవేళ ఉన్న చాలా రోజుల తర్వాతు రైతులకు ఇస్తారు. అలా ఇవ్వడం వలన పంట ఎండిపోయే పరిస్థితి ఉందని ఇప్పుడున్న విద్యుత్ అధికారులు, రైతుల మీద దయచూపి సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ తీసేసి త్రిఫేస్ ట్రాన్స్‌ఫర్‌ఎస్టిమేషన్ వేసి ఇవ్వవలసిందిగా రైతు పోకల కొమురయ్య కోరుతున్నారు.



# ఆచార్య మల్లారెడ్డికి హానరరీ ఫెల్లోషిప్ ప్రధానం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డిని అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ ]]]]]]ఫెలోషిప్" ప్రధానం చేయటం జరిగింది, హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో మే 11వ తేది ఆదివారం సాయంత్రం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్న సమావేశంలో, మూడు పద్మ అవార్డుల గ్రహీత డాక్టర్ దువ్వురు నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ]]]]]] ఫెలోషిప్ అందుకున్నారు. భారత దేశం ఫోఖ్రాన్ అణు పరీక్షా విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే11వ తేదిన అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, »»honorary ఫెలోషిప్" ప్రధానం చేయటం జరుగుతుంది. శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి లో అత్యుత్తమమైన నిరంతర కృషికి గుర్తింపుగా అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ గౌరవ ఫెలోషిప్" ప్రధానం చేయటం జరుగుతుంది. ఈ సంవత్సరానికి గాను ఆచార్య మల్లారెడ్డి అందుకున్నారు, ఆచార్య మల్లారెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, సైన్సు విభాగాల డీన్‌గా, పాలక మండలి సభ్యులు గా, వ్యాయమ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్‌గా, గణిత శాస్త్ర విభాగ అధిపతిగా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ గా ఉన్నారు, జాతీయ స్థాయి అర్హత పరీక్ష సి.ఎస్.ఆర్.ఐ. జె. ఆర్.ఎఫ్.నెట్ అర్హులైన ఆచార్యరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 1998వ సంవత్సరంలో గణిత శాస్త్రం లో డాక్టొరేట్ సాధించారు, తన పరిశోధన నిమిత్తం అమెరిక సంయుక్త రాష్ట్రాలు సందర్శించారు, 2000-02 వ సంవత్సరంలో అమెరికన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేశారు. 2002 -07వ సంవత్సరంలో డాక్టర్ డి.ఎస్. కొఠారి స్కీం అండ్ విమెన్ సైంటిస్ట్ స్కీం" నిమిత్తం తైవాన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ చేశారు. 2007వ సంవత్సరంలో కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగం లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రవేశించారు, అయన పర్యవేక్షణలో 18మంది డాక్టొరేట్ పొందారు, 110 పేపర్లు పబ్లిష్ చేసారు, 3మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ లు పూర్తీ చేసారు, 2016వ సంవత్సరంలో తెలంగాణా అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా ఎంపికయ్యారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2021వ సంవత్సరం లో బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. పరిశోధనల నిమిత్తం బెంగళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సందర్శించారు, ఆచార్య మల్లారెడ్డిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య మల్లారెడ్డి ని అబినందించారు.



జనగామ వార్త

## ఈనెల 20నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

నర్మెట, మే 12 ప్రభాతవార్త :

నర్మెట మండలం మరియాపురంలో ఈనెల 20నుండి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించబడతాయని గండిరామవరం క్రికెట్ యూత్ అసోసియేషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. జిల్లా పరిధిలోని ఆయా మండలాలు గ్రామాల నుండి ఔత్సాహికులైన క్రికెట్ క్రీడాకారులు ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. ప్రథమ బహుమతిగా షీల్డ్ తోపాటు రూపాయలు 20వేల నగదు, ద్వితీయ బహుమతిగా షీల్డ్‌తో పాటు పదివేలు నగదు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. క్రికెట్ పోటీల్లో 25టీంలకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈనెల 18లోగా వారివారి టీంల పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు బోడికే వినోద్ 789350088 కుమార్ 9000745715లలో సంప్రదించాలని తెలిపారు.

## ఆర్టీసీ బస్సులో బంగారం చోరీ

రఘునాథపల్లి, మే 12 ప్రభాతవార్త :



ఆర్టీసీ బస్సులో ఓ మహిళ బ్యాగులో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బంగారం చోరీ చేసిన సంఘటన సోమవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చిత్తలూరి మమత అనే ప్రైవేట్ టీచర్ ప్రస్తుతం మెదక్ జిల్లా తూప్రాన్‌లో నివాసం ఉంటుంది. అయితే ఆమె హనుమకొండలో ఉన్న తనఅన్న వద్దకు వెళ్లడం కొరకు మధ్యాహ్నం జనగామకు చేరుకుంది. అక్కడి నుండి హనుమకొండకు వెళ్లేందుకై పల్లెవెలుగు బస్సు ఎక్కి ప్రయాణిస్తుండగా బస్సు రఘునాథపల్లి బస్టాండ్‌కు చేరుకునేసరికి తనవెంట తెచ్చుకున్న హ్యాండ్ బ్యాక్ తెరిచి చూసుకోగా అందులో ఉన్న 13 1/2 తులాల బంగారు ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్టు గుర్తించింది. వెంటనే తేరుకొని జరిగిన విషయాన్ని తోటి ప్రయాణి కులకు తెలుపగా వారు బస్ డ్రైవర్‌కు జరిగిన విషయాన్ని తెలిపారు. డ్రైవర్ వెంటనే బస్సును రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఆపి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులకు మమత తన ఆభరణాలు చోరీకి గురైన విషయాన్ని పోలీసులకు వివరించి ఫిర్యాదు చేసింది. ఈవిషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేష్ యాదవ్ తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. సోమవారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, క్రిష్టాజీ గూడెం, చిల్పూర్ అలాగే పాలకుర్తి మండలంలోని గూడూరులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకులకు పలు ఆదేశాలిచ్చారు. ముందుగా ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్‌లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యంతరలించాలని, గన్నిబ్యాగ్‌లలో, రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్‌లు, సివిల్ సప్లయ్, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# చెప్పడం కాదు.. చేసి చూపించడమే తెలుసు

- ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసిచూపిస్తా
- అభివృద్ధి పనులు చూసినా జ్ఞానం వస్తలేదు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నేను మాటలు చెప్పేవాడిని కాదు... పనులు చేసి చూపించడమే నాకు తెలుసునని, నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న బంజారా భవన్, వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి పరిశీలించి శంకుస్థాపనచేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 800కోట్లు కాదు 8పైసలు కూడా తేలేదు అంటున్న వారు నియోజకవర్గకేంద్రంలో నిర్మాణం అవుతున్న వంద పడకల ఆస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాలు చూసి అయినా బుద్ది తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు 77కోట్లతో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 20తండాలకు 38 కిలోమీటర్ల మేర బీటి వేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 17వేలకుట్ల జనాభా ఉన్న ఉన్న గిరిజనులకు నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ ఉండాలని 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీలు అయిన 8గిరిజన తండాలకు 1కోటి 60లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో 63లక్షలతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణ పనులు చేసుకున్నామని త్వరలోనే ప్రారంభించుకొనున్నట్లు తెలిపారు. బంజారా భవన్ వద్ద లేవలింగ్, డైనింగ్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. అతి త్వరలోనే స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 70కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, వాటికీ వీలైనంత మంజూరు తీసుకువచ్చి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 26కోట్లతో డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, వంద పడకల ఆస్పత్రి నిర్మాణం డిగ్రీ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయిన కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని కానీ అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసైనా బుద్ది తెచ్చుకోవాలన్నారు. ఎవరెన్ని అసత్య ఆరోపణలు చేసిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని, నియోజకవర్గ ప్రజలు సగర్వంగా తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రఘునాథపల్లి, మే 12 ప్రభాతవార్త :



ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కంచనపల్లి, ఖిలాషాపురం, అశ్వరావుపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కావటి యాదగిరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చి నెలరోజులు గడుస్తున్న వద్ద కొనుగోలు జరగడం లేదని మండిపడ్డారు. ఒకవైపు అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతుంటే ఐకెపి నిర్వాహకులు వద్ద కొనుగోలు చేపట్టకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరియైన విధానం కాదని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ఆయా ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో డబుల్ కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లేకుంటే అకాల వర్షాలతో రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు నాల్లాపల్లి దావీదు, మడి కంటి సోమన్న, కందుకూరు మల్లేశం, వసుల దానియేలు, చిట్యాల ఉప్పల య్య,నీలారపు సాంబయ్య, గోంగూల్ల దానియేలు, కాగితాల రాములు,ముప్పిడి ఎల్లయ్య, గొంగళ్ళ వెంకటయ్య, సురుగు రమేష్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

రఘునాథపల్లి, మే 12 ప్రభాతవార్త :

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి రఘునాథపల్లి మండలం కన్నాయ్యపల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాలకు పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణ మాఫి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం పైలెట్ గ్రామం అయిన కన్నయ్యపల్లికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వెళ్లి ప్రజలతో మాట్లాడి పథకాల అమలు విషయం గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆగ్రామంలో అర్హులైన అందరికీ పథకాలు ఇస్తాం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసకారి బుద్ది మళ్లీ ఒక్కసారి బయట పడిందన్నారు. కన్నాయపల్లి ఫైలెట్ గ్రామంలో ఇప్పటి వరకు ఏపథకం కూడా పూర్తిగా అమలు కాలేదనే విషయాన్ని ఇక్కడి ప్రజల నుండి స్పష్టం చేస్తున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఏంఅభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతున్నారని, తాను గణంకాలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో బొడ్రాయివద్ద బహిరంగ చర్చకు సిద్దమన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా పథకాల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ ఇంచార్జీ, మాజీ ఎంపిపి ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండల కో ఆర్డినేటర్, జనగామ జిల్లా మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్. బండి కుమార స్వామి. చాట్ల ఆంజనేయులు. సంజీవ రెడ్డి, గాలిరెడ్డి, ఎల్లయ్యా, శ్రీనివాస్ గౌడ్, మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు. కన్నయ్య పల్లి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, మే 12, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణ సౌకర్యం మందులు పారితోషికం అందిస్తుందన్నారు. సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్య అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ



ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేసవికాలంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవి కాలంలో బయటికి వెళ్లే ముందు తలకు తలపాగా కట్టుకొని బయటికి వెళ్లాలన్నారు. సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎం కోమల, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## వేణుగోపాల వెంకటేశ్వరస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మే 12, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటలోని శ్రీవేణుగోపాల వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా వార్షిక కళ్యాణ మహోత్సవంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, భక్తజనం పాల్గొన్నారు.

## చైతన్య గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, మే 12, ప్రభాతవార్త



గిర్నిబావి శ్రీ చైతన్య గురుకుల విద్యాలయం నందు 2004-2005లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని వారి గురువులతో ఏర్పాటు చేశారు. చదువుకున్న స్కూల్లోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషమని గురువులు, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సుమన్, శ్రీచైతన్య పాఠశాల చదువులమ్మ నేల అనే పాటను రవిచే ఆడియో రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య గురుకుల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు బైరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### -సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

### మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నర్సంపేట, మే 12, ప్రభాతవార్త

అకాల వర్షాలతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దొడ్డు ధాన్యం పండించిన రైతులకు కూడా 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు తరుగు పేర, తాలు పేర కింటకు 8 కేజీల చొప్పున తరుగు తీస్తు రైతులను నిలువ్ దోపిడి చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బస్తకు 2 కేజీలు మాత్రమే తరుగు తీయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులు వద్దకు రైతులు కిరాయి వాహనాల ద్వారా ధాన్యం చేరవస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించడం లేదని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో కల్లాల్లో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు సరిపడ తార్పలిన్ పర్చాలు అందించాలని కోరారు. రైతులు సరిపడ తాల్పలిన్ పరదాలు అందించాలని కోరారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, మంజుల, సాయిలు, పార్టీ నాయకులు అక్కపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బైండోవర్‌ను ఉల్లంఘించిన నింధితులకు జైలు శిక్ష

నర్సంపేట, మే 12. ప్రభాతవార్త



నాటు సారా నిర్మూలనకై నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిరంతరం దాడులు నిర్వహించడం జరుతుంది ఇట్టి దాడులలో భాగంగా చెన్నారావుపేట మండలం టీకేతండా గ్రామంలో దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన తేజావత్ కట్టమ్మ, తేజావత్ మన్ని అనే మహిళలు గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయినప్పటికి తమ ప్రవర్తనలో మార్పు రాకుండా తిరిగి నాటు సారా అమ్ముతూ అధికారులకు పట్టుబడగా నర్సంపేట ఎక్సైజ్ అధికారులు వారిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, ఎస్ఐ శార్వాణిలు తెలిపారు. ఈదాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, మే 12, ప్రభాతవార్త



ఈ నెల 20న దేశవ్యాప్తంగా నిర్వహించబోతున్న సార్వత్రిక సమ్మెను సిఐటియు మండల కన్వీనర్ జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకునే నిర్ణయాలతో కార్మికులకు ఇబ్బంది కరంగా ఉన్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం నాలుగు లెబర్ కోడ్స్‌ను దొడ్డి దారిలో ఆమోదించిందన్నారు. తద్వారా కార్మికుల హక్కులు కాలరాయడమే అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి అబ్బదాసి అశోక్, దూడయ్య, రాజు, రవి, తిరుపతి, సాయిచంద్, ఎండిపాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే

నల్లబెల్లి, మే 12, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలయాన్ని సందర్శించి స్థలదాత సురబోయిన రాంబాబును సన్మానించి గ్రామ ముదిరాజ్ కులస్తులను అభినందించారు. మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపిపి మండల క్రస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్, మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కంటమహేశ్వరుని కళ్యాణం

నర్సంపేట, మే 12, ప్రభాతవార్త



పట్టణంలోని ఇటుకాలపల్లి గ్రామంలో శ్రీసూరమాంబ శ్రీకంఠ మహేశ్వరుని కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఐదు రోజుల పాటు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ కంఠ మహేశ్వరునికి ఉత్సవాలు నిర్వహించారు. మొదటి రోజు ఆలయంలో మామిడి తోరణాల అలంకరణ, గౌడ కులస్తులకు మాలాధారణ, పటం కథ, రెండో రోజు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, మూడో రోజు జలాభిషేకం, నాల్గవ రోజు శ్రీసూరమాంబ దేవి- శ్రీకంఠ మహేశ్వరునికి కళ్యాణం రేణుక-ఎల్లమ్మతల్లి జమదగ్ని పండుగ బోనాల సమర్పణ, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా బోనాల కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం బొట్టు పెద్దమనుషులు కట్ల సుధాకర్‌గౌడ్, బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్, సంఘం అధ్యక్షులు బుర్ర ఆనందంగౌడ్, కార్యదర్శి కక్కెర్ల కుమారస్వామిగౌడ్, కోశాధికారి తాళ్లపల్లి అశోక్‌గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్‌గౌడ్, కట్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు ఉద్యమ సారథి పెద్దికి సన్మానం

నల్లబెల్లి, మే 12, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకాలం నుండి గులాబి జెండాను చేతబూని ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్తి బాధ్యలను తన భుజస్కందాలపై మోస్తూ ఓరుగల్లు గడ్డమీద రజితోత్సవ సభను విజయవంతం చేయుటకు శాయ శక్తుల కృషి చేసిన ఓరుగల్లు ఉద్యమ సారథి నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది

కోల్ బెల్ట్, మే 12, (ప్రభాతవార్త)

పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి కి సంబంధించిన మొత్తం 35 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.14,78,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.!!!యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయంనిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం



పనిచేస్తోందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఇటీవల పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందిన మొత్తం 146 మందికి ఈరోజు ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగా వకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# మే 20న సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనాలి

కోల్ బెల్ట్ , మే 12, (ప్రభాతవార్త)

మే20 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా ఈరోజు సింగరేణి భూపాలపల్లి పరిధిలో కేటీకే5, ఇంక్లైన్ గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ టీ ఎస్ యుఎస్ నాయకులు దాసరి జనార్ధన్ ఆ ద్వరము లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు దయాకర్, ఏ ఎఫ్ యు నాయకులు కే శంకర్ మాట్లాడుతూ....మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా కట్టడి చేస్తున్నదని, బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని ప్రవేటు ఆధానిల బొగ్గును.అధిక ధరకు కొనుగోలు చేస్తున్నదని అంబానీ, ఆదాని లాంటి మోడీ



దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నదని ఇందులో భాగంగానే 44, కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడుల ను తీసుకు వచ్చిందని బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి గని కార్మికులు పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పరిశ్రమల రక్షణకోసం, ఉద్యోగ భద్రతకోసం, అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 20న జరుగు సార్వత్రిక సమ్మెకు లో సింగరేణి కార్మికులు పాల్గొనీ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె పిలుపులో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగస్వామిగా ఉందని మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం సింగరేణి కార్మికులకు ఉందని గుర్తు చేశారు. సార్వత్రిక సమ్మెలో పిలుపులో ఏఐటియుసి, ఐఎన్టీయూసీలు భాగస్వాములుగా ఉన్నందున సింగరేణి గని కార్మికులను భాగస్వాములను చేసేందుకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు ముందుకు రావాలని అన్నికార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను విజయవంతం చేసేందుకు పూనుకోవాలనివారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కా సర్ల ప్రసాదరెడ్డి, జూపల్లి మల్లేష్, పి నర్సయ్య ,చంద్రశేఖర్, వెంకటేష్, ఆలీ, ఆర్ నరసయ్య, కే మధుకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం

కోల్ బెల్ట్, మే 12, (ప్రభాతవార్త)

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో గని కార్మికులకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడం జరుగుతుందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి అతిధి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు చెందిన అనేక పెండింగ్ సమస్యలను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు. ఇటీవల నూతన గనుల తవ్వకాల విషయమై సీఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రులను యూనియన్ సెక్రటరీ జనరల్ ప్రసాద్ నేతృత్వంలో కలిసి



వివరించడం జరిగిందన్నారు. సింగరేణిలో గనులు మూతపడుతున్న తరుణంలో నూతన బొగ్గు గనులను తవ్వడం కోసం అనుమతులు ఇవ్వాలని ఎందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ సొంతింటి పథకమును అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా మారుపేరుల విషయంలో కార్మికుల ఇబ్బంది పడుతున్న సమయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. సింగరేణిలో నూతన ఓపెన్ కాస్ట్ గనులకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతులను వచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు. గతంలో సింగరేణిలో కొనసాగిన టీబీజీకేఎస్ సమయంలో సాధించలేని అనేక కార్మిక సమస్యలను ఐఎన్టీయూసీ పరిష్కరించడం జరిగిందని నరసింహారెడ్డి వివరించారు. బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు వసునూరి రాజేందర్, బుచ్చయ్య, బ్రాంచ్ కార్యదర్శి బి అశోక్, షేక్ హుస్సేన్, వేణుగోపాల్, యాదవ్, గడిపె చక్రపాణి, రాజేష్ ఠాకూర్ , శనిగరపు శ్రీనివాస్ చర్చలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## గని ఆవరణలో క్రికెట్ క్రీడలు

కోల్ బెల్ట్, మే 12, (ప్రభాతవార్త)



బత్తుల వెంకటేశ్వర్లు జన్మదినోత్సవం సందర్భంగా కేటీకే8 గనికి చెందిన చెందిన క్రికెట్ క్రీడాకారులు అందరికీ ప్రోత్సాహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులు భాను ప్రసాద్ డివైజియం రాంబాబు గని మేనేజర్ శ్రీనాథ్ అసిస్టెంట్ మేనేజర్ , సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ విజేందర్, పిట్ సెక్రటరీ ఎల్ శంకర్, ఐ ఎన్ టి యు సి నుండి బ్రాంచి కార్యదర్శి కుడుదల శంకర్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, ఫిట్ సెక్రటరీ చీరాల రాజేష్ పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి కూడా క్రికెట్ టోర్నమెంటు మ్యాచ్ బత్తుల వెంకటేశ్వర్లు జన్మదినోత్సవ సందర్భంగా 120 మంది క్రికెట్ క్రీడాకారులు ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలో ఎంత ఉత్సాహంతో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఫ్రెండ్లీ వాతావరణంలో ఆడడం జరుగుతుంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా కార్మికుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్న బత్తుల వెంకటేశ్వర్లు ను కె టి కె ఓసి శ్రీ గని యాజమాన్యం మరియు క్రీడాకారులు అభినందించారు. అలాగే బత్తుల వెంకటేశ్వర్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా భూపాలపల్లి ఏరియా వ్యాప్తంగా క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీయాలని కార్మిక సోదరులందరూ కోరారు.అలాగే బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు అసిస్టెంట్ మేనేజర్ రత్నం శ్రీనాథ్ , శ్రావణ్, సునీల్, వెంకటేష్, దేవేందర్, కృష్ణ, బాబురావు, భరత్, శ్రీనివాస్, రఫీ లకు అభినందనలు తెలిపారు.

## గని కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా ఐఎన్‌టియుసి

కోల్ బెల్ట్, మే 12, (ప్రభాతవార్త)



సింగరేణి లో ప్రస్తుతం నెలకొన్న పలు కార్మిక సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడం జరుగుతుందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. ప్రధానంగా, పెర్క్స్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటీ కంపెనీల ఏర్పాటు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను ఇటీవల సింగరేణి సీఎండీ, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు. అంతేకాక, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలనీ, సింగరేణి కార్మికుల కోసం సొంత ఇంటి పథకం త్వరితగతిన అమలు చేయాలనే విజ్ఞప్తిని చేయగా, మంత్రి గారు సానుకూలంగా స్పందించారనీ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా గని కార్మికుల సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుటకు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జన ప్రసాద్ ఆధ్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.

# హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తీరాలి లేదంటే ఆమరణదీక్షకు సిద్ధం

**-సిపిఐ రాష్ట్ర సమితి**

**సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**

గార్ల, మే12 (ప్రభాతవార్త):

గత ఎన్నోయేండ్ల నుండి రాంపురం, మద్దివంచ, గ్రామపంచాయితీ పరిధి గ్రామాలు మండల కేంద్రానికి సరియైన రహదారి మార్గం లేక అనేక అవస్థలు పడుతున్నా గతప్రభుత్వాలు, ప్రజాపాలన అంటున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ పట్టించుకోవడం లేదని, రాంపురం గ్రామసమీపంలో పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన ఆధ్వర్యంలో చెక్‌డ్యాం వద్ద చేపట్టిన నిరాహారదీక్ష సోమవారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నిధులు మంజూరు చేయక, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టె విషయంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు




స్పందించని పక్షంలో అమరణనిరాహార దీక్షచేపట్టడం ఖాయమన్నారు. గతంలో సిపిఐ పార్టి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టి, జిల్లా కేంద్రం వరకు కాలినడకన పాదయాత్ర చేపట్టి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించి కోరుకోవడం జరిగిందన్నారు. చేసిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు పాఖాలయేటిపై 15కోట్ల నిధులతో శంకుస్థాపన చేసి వదిలివేశారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా నిర్మాణం చేపట్టితే ప్రజల కష్టాలు తప్పుతాయని ఆశపడితే సంవత్సరం కాలం గడిచినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో సిపిఐ పార్టి ఆధ్వర్యంలో నిరాహారదీక్షను చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణంపై స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షచేపట్టడం జరుగుతుందని బ్రిడ్జి నిర్మాణమేనా చేపట్టాలి లేదా మాప్రాణాలైనా బలితీసుకుంటామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, మాజి ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, సారిక శ్రీనివాస్, నాదెండ్ల పద్మ,లు ఆదివారం చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రాగం రమేష్, సింగు రమేష్, దార్ల నాగేష్, ధరావత్ వీరన్న, దూపాటి జనార్ధన్, మాగం లోకేష్, ఐరుగు వెంకటేష్, పొన్నం వెంకటేశ్వర్లు, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



## ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటల పరిశీలన

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే12,(ప్రభాతవార్త):



జిల్లాలోని ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటలను శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్, జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్నతో కలసి బేతోలు, మాధాపురం, రాయినిపట్నం తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులను, పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయలు, పూలు, మల్బారి, మునగ, వెదురు, తేనెటీగల పెంపకం తదిరత వాటిని చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట డీన్ డాక్టర్ చీనానాయక్, శాస్త్రవేత్తలు డాక్టర్ కె.నాగరాజు, ప్రశాంత్, వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు, కరుణాకర్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మొలకెత్తిన వడ్లు

**-కన్నీటి పర్యాంతమవుతున్న రైతన్నలు**

మరిపెడ,మే12,(ప్రభాతవార్త):



మండలంలోని పురుషోత్తమాయ గూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని లారీల్లో తరలించడంలో జాప్యం చొటుచేసుకుంది. దీంతో గత నెల 15రోజులుగా కొనుగోలు చేసిన దాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన కౌలురైతు గండి వీరభద్రం నెలరోజుల క్రితం ఐకెపి సెంటర్‌కు వడ్లు తీసుకొచ్చి ఆరబెట్టాడు. కాంటా పెట్టిన ధాన్యం బస్తాలు అక్కడే ఉంచారు. వారం రోజుల క్రితం వచ్చిన వర్షానికి వడ్లు మొలకెత్తాయి. కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా వడ్లు మొలకెత్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యాంతం అవుతున్నారు. అదేవిధంగా రైతులు శ్రీనివాస్‌చారి, వెంకన్న తదితరులకు చెందిన సుమారు 100బస్తాల వడ్లు మొలకెత్తాయని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు చేసిన దాన్యాన్ని మిల్లులకు తరలించాలని వేడుకుంటున్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):

ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని కంబాలపల్లికి చెందిన వంగూరి స్రవంతి తాను పాపతో ఒంటరిగా ఉంటున్నానని కాంట్రాక్ట్ జాబ్ ఇప్పించాలని ధరకాస్తు చేసుకుంది. అదేవిధంగా మానుకోట పట్టణంలోని రెడ్డిబజార్‌కు చెందిన కె.జ్యోతి తనకు తనకు డాక్టర్ కుమారస్వామి ఆసుపత్రి వద్ద 96గజాల స్థలం ఉందని దానిని ఇతరులు ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించారని వారిపై చర్యలు తీసుకొని స్థలాన్ని తిరిగి ఇప్పించాలని ధరఖాస్తు చేసుకున్నారు. వివిధ శాఖలకు మొత్తంగా 85ధరకాస్తులు రాగా వాటి పరిష్కార ని మిత్తం ఆయాశాఖలకు ధరఖాస్తులు అందించారు. డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నర్సింహ మూర్తి, నర్సింహస్వామి, సురేష్, హరిప్రసాద్, శ్రీమన్నారాయణరెడ్డి, దేశిరాం, రాజయ్య, సత్యనారాయణమూర్తి, జయశ్రీ, శంకర్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 60కిలోల ఎండుగాంజాయి స్వాధీనం

మహబూబాబాద్ టౌన్,మే12,(ప్రభాతవార్త):



వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, మహబూబాబాద్ డిపిఈవో కిరణ్‌ల ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో కురవి గేట్ సమీపంలో ఎండుగంజాయిని రైళ్ల ద్వారా సరఫరా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. కురవి గేట్ సమీపంలో చెట్ల పొదల చాటున 2తెల్లటి ప్లాస్టిక్ సంచులలో 60కిలోల ఎండు గంజాయిని గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నిందితులు ఎవరనేది తెలియరాలేదని, కేసు విచారణలో ఉందని తెలిపారు. ఈ సోదాల్లో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్‌రావు, నీరజ, ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, కిరీటి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, మధు, కానిస్టేబుళ్లు రాజు, శ్రీను, శేఖర్, ఇబ్రహీం, భవాని, నర్సింహారావు, రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో బొడ్రాయి అమ్మవారికి బోనాలు

గార్ల, మే12 (ప్రభాతవార్త):

మండల పరిధి అంజనాపురం గ్రామంలో బొడ్రాయి(సీతల పరమేశ్వరి) అమ్మవారిని ప్రతిష్ఠించి 10వ సంవత్సరం సందర్భంగా సోమవారం గ్రామస్తులు భక్తిశ్రద్దలతో బోనాలు సమర్పించారు. తొలుత గ్రామస్తులు అమ్మవారికి జలాభిషేకం చేసి పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిఇంటి నుండి బోనం తయారు చేసి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా గుగులోత్ లక్ష్మణ్ దంపతులు, మూడ్ బాబు దంపతులు బొడ్రాయి అమ్మవారికి నేత్రాలు సమర్పించారని, ఉమ్మడి ముల్కనూరు గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ బాణోత్ రాంజీ దంపతులు బొడ్రాయి తల్లిమట్టు ట్రైల్స్ వేయించారని అందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపెద్దలు బాణోత్ రాంజి, కుబీర్‌సింగ్, శంకర్, లక్ష్మణ్, భాస్కర్, రామ్, చందు, యువనాయకులు కళ్యాణ్, సంతోష్, అనిల్, మంగిలాల్, పృధ్వి, అజయ్, శ్రీరాం, సీతారాం, రాజారాం, శ్రీకాంత్, సతీష్, సధీర్, బాబు, సేవాలాల్ సేనా మండల అధ్యక్షులు గుగులోత్ సాయికుమార్, తదితరులున్నారు.



## టిడిపి మండల నూతనకమిటి ఏకగ్రీవం

గార్ల, మే12 (ప్రభాతవార్త):





తెలుగుదేశం పార్టి మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టి తెలిపింది. సోమవారం స్థానిక టిడిపి పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల నూతన కమిటి ఎన్నిక కార్యక్రమంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి మహ్మద్ ఇమామ్ పాల్గొని ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి మండల అధ్యక్షులుగా యలమరెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కత్తిసత్యం, నూతనపాటి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగాబాణోత్ రామ్‌జీ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జాస్తి రాజా, మేడేపల్లి దశరథ్, కార్యదర్శులుగా సిరిమర్తి వీరన్న, షేక్ ఖాసింబీ, తానం శ్రీనివాసరెడ్డి, కోశాధికారి సుంకర ఉపేందర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మౌళికవసతులు కల్పించాలి

జనగామ, మే 12 (ప్రభాతవార్త :




వీరనారి ఐలమ్మనగర్ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు ప్లాట్‌కలిగి ఇల్లు కట్టుకొని కబ్జాలో ఉన్న ప్రతిఒక్కరికి మున్సిపల్ ద్వారా మోటివేషన్ చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని, అలాగే గృహలక్ష్మీ ద్వారా ఐదులక్షల రూపాయలు ఇవ్వాలని, మిషన్ భగీరథ వాటర్ పైపులు లైన్ ద్వారా మంచినీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జనగామ సిపిఎం పట్టణ కార్యాలయంలో జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం2012-13వ సంవత్సరంలో ఇచ్చిన ఇందిరమ్మ పట్టా లబ్ధిదారులకు 5లక్షల రుణం గృహలక్ష్మీ ద్వారా ప్రత్యేక అవకాశం కల్పించి ఇవ్వాలన్నారు. లేకపోతే లబ్ధిదారులతో పెద్దఎత్తున ఆందోళనలో చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, ఎండి గౌసియా, ఏనుగుల కమల, బండ సౌందర్య, మున్సిపట్ల జయ, ఎర్ర రజిత, పద్మ, జ్యోతి, మల్లేష్, కవిత, సుజాత, చింతల శ్రీలత, అంజమ్మ, రజిత, కొన్నె శాంత, కప్ప గళ్ల వెంకటేష్, మాదాసి సుధాకర్, బాలస్వామి, పాల్వాయి పద్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# వైద్య సేవలో నర్సులు కీలకం

తొర్రురూ మే12 ప్రభాతవార్త,



వైద్య సేవలో నర్సుల పాత్ర ప్రముఖమైందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుగుణాకర్ రాజు మాట్లాడుతూ రోగుల సేవలో తరించిన మహోన్నత వ్యక్తి నైటింగేల్ అన్నారు. ఆమె చేసిన సేవలకు పురస్కారంగా నైటింగేల్ జన్మదినాన్ని అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నర్సింగ్ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరు ధన్యులన్నారు. డాక్టర్ల కంటే నర్సులే రోగులతో ఎక్కువ సమయం గడుపుతారన్నారు. రోగికి అవసర మైన సేవలందించడంలో నర్సులే కీలకమని, వారిని గౌరవించడం మన ధర్మమని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నర్సులు చేసిన సేవలు వెలకట్ట లేనివని కొనియాడారు. మండల వైద్యాధికారి జ్వలిత, మీరాజ్, ప్రియాంక, మానస, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు,మే 12,ప్రభాతవార్త,



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యక్తిగత సహాయకుడు పరమేశ్వర్ తండ్రి కొలనుపాక సిద్దులు (56) అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో మరిణించగా సోమవారం తొర్రూరు మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు సోమవారం ఆయన స్వగ్రామైన జనగాం జిల్లా వడ్లకొండ గ్రామానికి వెళ్ళి పార్థివ దేహానకి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దయాకర్ రావు వ్యక్తిగత సహాయకులు పరమేశ్వర్ తండ్రి మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో తొర్రూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపిఇప తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ కోఆప్షన్ షేక్ అంకూస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజలింగు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ

కాటారం, మే 12, ప్రభాతవార్త



ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన రాజలింగు కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో సోమవారం పర్యటించి ఇటీవల జరిగిన విషాద ఘటనపై స్పందించారు. ఈ నెల 8వ తేదీ (గురువారం) ఇసుక లారీ ఢీకొనడంతో దుర్మరణం చెందిన తుల్సేగారి రాజలింగు కుటుంబ సభ్యులను ఎంపీ వ్యక్తిగతంగా కలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. హమాలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్న రాజలింగు ఆకస్మిక మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసిందన్నారు. ఎంపీ వంశీకృష్ణ బాధిత కుటుంబానికి ఆర్థికంగా, న్యాయపరంగా ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనల్లో బాధిత కుటుంబాలు అనాథలుగా మిగలకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే కాటారం సబ్‌స్టేషన్ పల్లికి చెందిన తోట రవి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాళ్ళు కోల్పోయిన ఘటనపై కూడా ఎంపీ వంశీకృష్ణ స్పందించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి సానుభూతి వ్యక్తం చేయడమే కాకుండా, మెరుగైన వైద్యం మరియు ప్రభుత్వ సహాయం అందేలా చూడనున్నట్లు హామీ ఇచ్చారు.

## రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి

### -తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

కాటారం, మే 12, ప్రభాతవార్త



రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం కాటారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తీవ్రంగా ఖండించారు. సిబిల్ స్కోర్ నిబంధనను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఇబీసీలలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు, గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపేన ఇస్తామని అన్నారు. ఇప్పటివరకు దాని ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనలతో పేదల బతుకుల్లో ఎలాంటి మార్పు రాదని అన్నారు. కనీసం 10లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన ఎవరి ప్రయోజనలకోసమో ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, సహాయ కార్యదర్శి మినుగు నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దారకొండ సూర్యశంకర్ పాల్గొన్నారు.

## మండల బి జె పి పార్టీ అధ్యక్షునిగా దుంపల సందీప్

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 12



మండల కేంద్రానికి చెందిన దుంపల సందీప్ ను బి జె పి మండల పార్టీ అధ్యక్షునిగా పోలేపల్లి వెంకటేశ్వర్లు ని మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎంపిక చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో మా సేవలు గుర్తించి మా పై ఎంతో నమ్మకం ఉంచి మమ్ములను నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు వల్లపు వెంకటేశ్వర్లు, వద్దిరాజు రామచంద్ర రావు కి మరియు పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ మండలంలో భారతీయ జనతా పార్టీని బూతు స్థాయి నుంచి మరింత బలోపేతం చేయుటకు కృత నిశ్చయంతో పని చేస్తామని వారిరువురు తెలిపారు

## సైనికుడు మురళినాయక్‌కు ఘననివాళ్ళు

నెల్లికుదురు,మే 12, ప్రభాతవార్త



ఇటీవల యుద్ధంలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లాకు గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీర జవాన్ మురళీనాయక్ సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘననివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నలమాస తోతాద్రీ, బుద్ద వెంకన్న, గుగులోతు వెంకన్న, సురేష్, దేవేందర్‌నాయక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుని మృతి

చిన్నగూడూరు,మే 12,ప్రభాతవార్త

చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు మృతిచెందని సంఘటన సోమవారం మండలంలోని జయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మత్స్యకారుడు కొండ సైదులు(55) రోజువారిగా జయ్యారం పెద్దచెరువుకు చేపల వేటకు వెళ్లాడు. చేపల వేట సమయంలో వల కాళ్లకు చుట్టుకోవడంతో నీటిలో మునిగి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో రైతు మృతి

నెల్లికుదురు(పెద్దవంగర),మే 12, ప్రభాతవార్త

వరిదాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో రైతు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని పోచంపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...గంట్లకుంట గ్రామానికి చెందిన కిషన్ (51)దాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రతిరోజు వరిదాన్యంను అరబెట్టేవాడు. సోమవారం అరబెట్టిన వడ్లను ఎండలో పడ్తుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి పోయినట్లుగా స్దానికులు తెలిపారు.

## వీరజవాన్ మురళీనాయక్‌కు కొవ్వత్తుల ర్యాలీ

నెల్లికుదురు,మే 12, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన భారత్..పాక్ యుద్ధంలో భారతదేశం తరుపున పోరాడి ప్రాణాల ర్పించిన మురళినాయక్‌కు సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, కార్యనిర్వాహణ అద్యక్షులు యాసం రమేష్, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, డివిజన్ అద్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్, మునిగలవీడు మాజీ సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, తూళ్ళ వివేక్, వివిధ గ్రామాల గ్రామపార్టీ అద్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిగ్రీ దోస్త్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,మే 12,ప్రభాతవార్త,

డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం కొనసాగుతున్న దోస్తు విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన సమావేశంలో దోస్త్ అడ్మిషన్ వివరాలను ఆయన వెల్లడించారు. మూడు విడుతల లో డిగ్రీ అడ్మిషన్లు కొనసాగుతాయని ప్రస్తుతము మొదటి విడత అడ్మిషన్ పొందే విద్యార్థులకు కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో ఏమైనా సమస్యలు ఏర్పడితే నివృత్తి చేయడానికి కళాశాలలో హెల్‌ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9059762412, 9848529152 సంప్రదించాలన్నారు.

## భక్తి ప్రపత్తులతో సుదర్శన హోమం

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం భక్తుల గోవిందనామ స్మరణ మధ్య భక్తి ప్రపత్తులతో సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అర్చకుల బృందం



ఈ హోమాన్ని వేదమంత్రోచ్ఛరణలతో ఘనంగా నిర్వహించారు. నిర్వహించే పనుల్లో ప్రతికూల శక్తుల తొలిగింపు, కోరిన కోర్కెలు నెరవేరేందుకు, ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోరుతూ ఈ హోమం నిర్వహిస్తారు. లక్ష్మీనారాయణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఈ సుదర్శన హోమాన్ని చేపట్టారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అన్ని నిత్య పూజా కార్యక్రమాలతో పాటు నిర్వహించిన ఈ సదుర్శన హోమంను భక్తులు తిలకించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేసి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేసారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. అదేరోజు సాయంత్రం స్వామి వారి అశ్వవాహన సేవ, అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు.

## విగ్రహావిష్కరణపై ఆరోపణలు సరైందికాదు

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ వ్యవహారాన్ని వివాదాస్పదం చేసే విధంగా ఆరోపణలు చేయడం సరైంది కాదని నిర్మాణ కమిటీ సారథిగా వ్యవహరించిన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. విగ్రహావిష్కరణను రాజకీయం చేసారంటూ బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలకు ఆయన స్పందిస్తూ సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్‌హెచ్ నిర్మాణంలో భాగంగా గూడూరులో చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల సందర్భంగా గతంలో ఉన్న అంబేడ్కర్ విగ్ర హాన్ని తొలిగించి బస్టాండ్ ప్రాంగణంలో ఉంచితే ఐదేళ్లుగా ఈ వ్యవహా రంపై కన్నెత్తి చూడని నాయకులు విమర్శలు చేయడం ఎంతవరకు సమం జసమంటూ నిలదీసారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం గురించి అన్ని రాజకీ య పార్టీల వారికి, విద్యార్థి, కుల, ప్రజా సంఘాల వారికి సమాచారం ఇవ్వడం జరిగిందని, ఎవరినీ విస్మరించలేదని అన్నారు. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో అందరితో పాటు తాను భాగస్వామినయ్యాయని, మిగిలిన వారందరు కలిసి తనకు నిర్వహణ భాధ్యతను అప్పగించారని, ఆ భాధ్యతను నెరవేర్చానని అన్నారు. అంతే తప్ప ఈ విషయలో ఎలాంటి రాజకీయ బేధాభిప్రాయాలకు తావివ్వలేదని కత్తి స్వామి అన్నారు. నిర్వాహకులను అవమానపరచే విధంగా మాట్లాడడం సరైందికాదన్నారు.

## పోడు భూములను పరిశీలించిన హుసేన్‌నాయక్

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

మండలంలోని గుండెంగ శివారులో వివాదాస్పద పోడు భూములను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ సోమవారం పరిశీలించారు. మహబూబాబాద్ అటవీ రేంజ్‌లోకి వచ్చే ఈ ప్రాంతాన్ని తహసిల్దార్, అటవీ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులతో మాట్లాడి వారి విజ్ఞప్తులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హుసేన్‌నాయక్ మాట్లాడుతూ ఈ భూముల సాగు విశయంలో సంబంధిత అధికారులు రైతుల పక్షాన ఆలోచించి హక్కు పత్రాల కొరకు వారి నుంది ధరఖాస్తులు స్వీకరించాలని కోరారు. వరంగల్, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో పోడు భూములు సాగు చేసుకుంటున్న కొంతమంది నిరుపేద రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ కింద హక్కుపత్రాలు మంజూరు కాలేదన్నారు. హక్కు పత్రాలు కలిగిఉన్న రైతులు తమ సాగుభూముల్లో బావులు తవ్వుకోవడానికి అనుమతించాలని హుసేన్‌నాయక్ అధికారులకు సూచించారు. ఆయన వెంట గూడూరు తహసిల్దార్ చంద్రరాజేశ్వర్‌రావు,



## ఎస్ఎస్‌సి మండల టాపర్‌కు సన్మానం

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

ఎస్ఎస్‌సి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన మండలంలోని తీగలవేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, లక్ష్మీపురం గ్రామ వాసి



బాదావత్ పరమేశ్వరిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వాంకుడోతు నవీన్ ఆధ్వర్యంలో విద్యార్థిని పరమేశ్వరిని సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసారు. మొన్నటి ఎస్ఎస్‌సి ఫలితాల్లో పరమేశ్వరి 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రతినిధి మైస శ్రీనివాస్, గోర్‌సేన భాధ్యులు బానోతు మంగీలాల్, అర్జున్, బిచ్చ, వాసు, వీరన్న, సంతోష్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

## రైతుల ఇబ్బందులు తొలిగించాలి

*కేసముద్రం, మే 12, ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే తొలిగించాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్ చేసారు. ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించి అక్కడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. నెల రోజుల నుండి రైతులు తమ ధాన్యాన్ని ఈ కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నారని, బస్తాలు అందుబాటులో లేక, తూకం వేసిన ధాన్య బస్తాలను సకాలంలో గోదాములకు తరలించేందుకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మిగతా రైతులకు వెంటనే గన్నీబ్యాగులు అందజేసి త్వరగా కాంటాలు పెట్టించాలని, వెంటనే ధాన్యం బస్తాలను గోదాములకు తరలించాలని కోరారు. ఈ ఇబ్బందులపై అక్కడి నుండే ఆయన కేసముద్రం తహసిల్దార్‌తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తులసిమొగ్గ శేఖర్, రైతులు ఐలయ్య, అంజయ్య, రమేష్, శ్రీనివాస్, కొమురమ్మ పాల్గొన్నారు.

## సృజనను పరామర్శించిన అటవీశాఖ అధికారి మంగిలాల్

*గంగారం మే 12ప్రభాతవార్త*

గంగారం మండలంలోని మామిడిగూడెంలో తూనికి ఆకుల సేకరణ కు వెళ్లి అడవి దున్న దాడిలో గాయపడిన సృజనను సోమవారం గంగారం అటవీశాఖ రేంజ్ అధికారి మంగిలాల్ తన సిబ్బంది తో కలిసి సృజనను పరామర్శించారు ఆమెకు ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం ను త్వరగా వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిఆర్వో సతీష్,ఎఫ్ బి ఓ.చందూలాల్ తదితరులు పాల్గొన్నారు






## కమనీయం.... లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

*గూడూరు, మే 12, ప్రభాతవా*

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, భక్తుల కొంగు బంగారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కళ్యాణోత్సవం సోమవారం రాత్రి కనుల పండుగగా జరిగింది. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి ప్రారంభం కాగా వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో



భాగంగా ముందుగా సాయంత్రం స్వామివారి, ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని పాంచ రాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం అర్చకుల వేదమంత్రాలు, భక్తుల గోవిందనామస్మరణ మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ ప్రముఖులు పలువురు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, ఆభరణాలు సమర్పించారు. కళ్యాణోత్సవంలో మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుక భక్తులను అలరించింది. కళ్యాణోత్సవం తర్వాత స్వామి వారికి అర్చన చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, ఆలయ అర్చకుడు వేణుగోపాలస్వామి, ప్రత్యేకంగా విచ్చేసిన అర్చక ప్రముఖులు అనంత శేషరాజన్ చా ర్యులు, వంశీకృష్ణమాచార్యులు, గోపాల కృష్ణమాచార్యులు కళ్యాణ వేడుక నిర్వహించగా ఈ వేడుకల్లో ఆలయ కమిటి చైర్మన్ ఏపూరు శ్యామసుందర్ రెడ్డి, అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, శివాలయ చైర్మన్ ఏపూరు రవీందరరెడ్డి, ఉపేందర్ రెడ్డి, వేణుమాధవ రెడ్డి, సుభాష్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎస్ ఐ గిరిధర్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, బీరం శ్రీపాల్ రెడ్డిల తో పాటు పలువురు ఆలయ కమిటి ప్రతినిధులు, సేవా సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు భిక్ష

*, పరకాల మే 12 (ప్రభాత వార్త)*

పరకాల మండలం మల్లక్కపేట భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల ధరించిన స్వాములకు, భక్తులకు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి సోమవారం భిక్ష నిర్వహించారు. ఆలయంలో హనుమాన్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రాజిరెడ్డి ఆహ్వానం మేరకు హనుమాన్ స్వాములు విచ్చేసి బిక్ష ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ బిక్షలో సుమారు 200 మంది పైగా హనుమాన్ మాలధారణ స్వాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ ఆశీస్సు లు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హనుమాన్ సర్వ జగత్ రక్షకుడన్నారు. హనుమాన్ స్వామి అనుగ్రహంతో అన్నింటా శుభం కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ అంబిర్ మహేందర్, ఆలయ ప్రధానార్చకులు కాటూరి జగన్నాధాచార్యులు నాయకులు అల్లం రఘు నారాయణ,కొత్తపల్లి రవి, మిట్ట బాలరాజు ,దొమ్మటి శంకరయ్య ,మంద నాగరాజు,దుప్పటి సాంబశివుడు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల వినతులపై ప్రత్యేకదృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల వినతులపైన ఆయా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేకదృష్టిసారించి పరిష్కరించాలని, అలాగే ప్రభుత్వ పథకాల అమలులో మండల స్పెషల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రజల సమస్యల పైన వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజావినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో త్వరగా విచారణచేసి వివిధ సమస్యలపైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో అలాగే జూమ్ మీటింగ్ ద్వారా తహసీల్దార్‌లతో కలెక్టర్ పలు అంశాల మీద సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు నిరుపేదలకి



అందడంకోసం మండలస్పెషల్ అధికారుల పర్యవేక్షణ చాలా కీలకమన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చుడాలని, అలాగే ఇప్పటివరకు వెరిఫికేషన్ పూర్తిచేసిన వాటిని ఆన్లైన్‌లో త్వరగా నమోదు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు. రాజీవ్ యువవికాస పథకంకి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జరుగుతున్న సిబిల్ స్కోర్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి ఫైనల్ లిస్ట్‌ని సంక్షేమశాఖ అధికారులు త్వరగా సమర్పించాలన్నారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో జనగామ జిల్లా మొదటిస్థానంలో ఉందని, ఇదేస్థానం కొనసాగాలి అంటే మరో 15రోజులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. తేమశాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు అవ్వాలని, ఆ వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు కావాలని, రవాణాకి సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మండల అధికారులు, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే వేసవికాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంకి సంబంధించి త్వరగా పనులను ఫైనల్ చేయాలని, పేమెంట్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, మండలస్పెషల్ అధికారులు అట్టి క్యాంపులను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కలెక్టరేట్ గురించి మాట్లాడుతూ ప్రతీఫ్లోర్ లో సానిటేషన్ నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రతీ కార్యాలయంలో సిబ్బంది సమయానికి అటెండెన్స్ కరెక్ట్‌గా ఉండేలా అన్నిశాఖల అధికారులు చూసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు మళ్ళీ ఉంటాయని, ఆ సమయంలో ఎలాంటి తేడా అయిన గమనిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నేడు జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలపై 47వినతులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీవో, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పరిశోధనలకు అనువైన ప్రదేశం మల్యాల

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:*



శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిశోధనలకు జిల్లాలలోని మల్యాల గ్రామం అనువైన ప్రదేశమని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి, శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిశోధనలకు మల్యాల అనువైన ప్రదేశమని ఇక్కడ అధికంగా మామిడి, జామ, సపోట, పనస తదితర ఉద్యాన పంటలపై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. మల్యాల ద్వారా వరంగల్ చపాటా మిరపకాయకు భౌగోళిక సూచిక జిఐ ట్యాగ్ వచ్చిందని, ఇది తెలంగాణలో 18వ ఉత్పత్తిగా గుర్తింపు పొందిందన్నారు. స్థానికంగా దీనిని టోమాటో మిరపకాయ అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ చీనానాయక్, జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, ప్రశాంత్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, మే 12 (ప్రభాతవార్త :*

జనగామ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తికావాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. బతుకమ్మ కుంటఅభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గరలో నిర్మాణంలో ఉన్న



లేబర్‌ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులన్నీకూడా నిర్దేశిత గడువులోగ పూర్తి కావాలని, త్వరగా అందుబాటులో కి తీసుకురావాలని, పనులన్నీ నాణ్యతతో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సి పల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 (ప్రభాతవార్త :*



బుద్ధ పూర్ణిమ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయ ప్రాంగణంలోని గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, గౌతమ బుద్ధునికి సంబంధించిన పుస్తకాల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వసతిగృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధనలు నేటి తరం అవసరం అన్నారు. విద్యార్థులు ఆయన బోధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భారవి శర్మ, డాక్టర్ సోమయ్యతో పాటు లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్, లైబ్రరీ ఇంచార్జ్ ప్రభాకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో రామప్ప

**మిస్ వరల్డ్ కంటెస్టెంట్ ల సందర్శన నేపథ్యంలో**

**భారీ బందోబస్తు సిద్ధం**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్**

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*



ఈనెల 14న ములుగు జిల్లాకు మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు వస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ రామప్ప దేవాలయం దాని పరిసర ప్రాంతాలను సందర్శించి తనిఖీ చేశారు. కంటెస్టెంట్ లు సందర్శించే అవకాశం ఉన్న ప్రతి ప్రదేశాన్ని జిల్లా పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి తనిఖీ చేసి భద్రతాపరమైన విషయాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బందోబస్తు విషయమై 1 అడిషనల్ ఎస్పీ, 1 ఏఎస్పీ, ఇద్దరు డిఎస్పి లు, 14 మంది సిఐలు, 43 మంది ఎస్ఐలు, 127 మంది ఏఎస్ఐ/హెచ్ సి లు 360 మంది కానిస్టేబుల్ లు, 160 మంది మహిళా కానిస్టేబులు, 54 మంది హోంగార్డులు, 113 మంది టీజీఎస్పీ కానిస్టేబుల్లు, 125 మంది స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ లు మొత్తం వెయ్యి మంది అధికారులు,సిబ్బంది తో భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రత సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలు ఎస్పీ తో పాటు ములుగు డిఎస్పి రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సిఐ సురేష్, వస్రా సీఐ రవీందర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు

**-కాళేశ్వర క్షేత్రం**

**ఘట్టానికి వేదిక కాబోతోంది**

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాళేశ్వరం, మే 12, (ప్రభాతవార్త*

కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కర పనులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలిస్తూ పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దక్షి ణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి



కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకారంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# అందాల పోటీల పై ఉన్న శ్రద్ధ..అన్నదాతల పై లేదు

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి..**
**కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన మొక్క జొన్న రైతులు...**
**ప్రజా ప్రభుత్వం అంటే రైతులకు అన్యాయం చేయడమేనా...**
**దొడ్డి దారిన తప్పించుకు పోయిన కలెక్టరేట్ అధికారులు..**
**నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన రైతులు..**
**అధికార,ప్రతిపక్ష పార్టీల అండే ఆర్గనైజర్లకు శ్రీరామరక్ష...**
**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మౌనం ఖరీదు ౯౦౦ మంది మొక్కజొన్న రైతుల జీవితాలు..**
**భద్రాచలం ఎమ్మెల్యే రాజీనామా చేయాలనీ నినాదాలు చేసిన రైతులు...**
**రాజకీయ ముసుగులో ఆర్గనైజర్ల దొంగాట...**
**నష్టపరిహారం రాకుండా అడ్డుకునేది ఆర్గనైజర్లే...**
**కలెక్టర్ ను తప్పుతోవ పట్టిస్తున్న ఆర్గనైజర్లు..**
**వ్యవసాయ కమిషన్ కోదండ రెడ్డి ఆదేశాలు సైతం బేఖాతర్..**
**వ్యవసాయ కమిషన్ రావాలని రైతుల విన్నపాలు.రైతులందరికీ**



### న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చిన కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

ప్రజా ప్రభుత్వంలో అధికారులు అందాల పోటీకి ఇచ్చే ప్రాధాన్యత అన్నదాతలకు ఇవ్వడం లేదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి ఆవేదన చెందారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో 9 వందల మంది మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు రైతులు ముట్టడి చేశారు.ప్రజా ప్రభుత్వం పేరును కొందరు ప్రజా ప్రతినిధులు,అధికారులు బధనాం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు.బహుళజాతి కంపెనీలుచేసిన మోసం కారణంగా మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు రైతులకు లక్షల్లో నష్టం జరిగినా ఇంతవరకు ప్రజా ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పూర్తిస్థాయి న్యాయం చేయలేకపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా తప్పించు కోని తిరుగుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే రాజీనామా చేయాలనీ రైతులు నినాదాలు చేశారు.ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మౌనం ఖరీదు 900 మంది మొక్కజొన్న రైతుల జీవితాలు..విత్తన ఉత్పత్తి సాగు రైతులనుఏబీసీలు గా విభజించడం వల్ల నష్టం జరుగుతోందని రైతులు అందర్నీ ఒకే గ్రేడ్ లో ఉంచాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి అన్నారు. కంపెనీల నుండి వచ్చిన నష్టపరిహారం రైతులకు అందకుండా ఆర్గనైజర్లు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.అధికార,ప్రతిపక్ష పార్టీల్లో ఆర్గనైజర్లు ఉండబట్టే రైతులకు అన్యాయం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నుండీ గుడవర్తి నర్సింహా మూర్తి, మన్యం సురేష్, దనపనేని నాగరాజు ని బహిస్కరించాలని రైతులు డిమాండ్ చేశారు.అవినీతి పరులైన ఆర్గనైజేర్లకు అండగా ఉండేది రాజకీయ పార్టీలే అన్నారు.రెండో తారీఖు న చెక్కుల పంపిణి చేస్తామని కలెక్టర్ దివాకరా టి ఎస్ రైతులకు హామీ ఇచ్చారని అన్నారు. రెండు రోజుల్లోనే అంతా తారు మారు అయిందన్నారు. ఆర్గనైజర్లకు అధికార పార్టీ ఎమ్మెల్యే,మంత్రుల మద్దతు ఉండబట్టే రైతులకు న్యాయం జరగడం లేదన్నారు.వ్యవసాయ కమిషన్ ని సైతం తప్పుత్రోవ పట్టిస్తూ ఉన్నారని తెలిపారు.తప్పుడు పత్రాలు సృష్టించి రైతులకు వచ్చిన నష్టపరిహారం మొత్తం ఆర్గనైజర్లే కాజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.డెబ్బై రోజుల నుండీ రైతులు ఆందోళన చేస్తూ ఉన్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మౌనం ఖరీదు 9 వందల మంది మొక్కజొన్న రైతుల జీవితాలని తెలిపారు.కలెక్టర్ ను తప్పుతోవ పట్టిస్తున్న ఆర్గనైజర్లు..రైతులు ఆందోళన చేస్తూ ఉంటే అధికారులు పట్టించు కోలేదని అన్నారు. రైతులకు మనీ ల్యాండరింగ్ నోటీసులు ఇచ్చినప్పుడు రైతులకు పెట్టుబడి పెట్టలేదని కంపెనీ యాజమాన్యం,ఆర్గనైజర్లు రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు, వివరణ ఇచ్చిన అంశం మరోసారి గుర్తు చేశారు. ఆర్గనైజర్లు, కంపెనీ ఉద్యోగులు కలెక్టర్ కు తప్పుడు లెక్కలు చూపించి రైతులను మోసం చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం దృష్టి సారించక పోతే 9 వందల మంది రైతులు తీవ్రంగా నష్ట పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్ మాటను లెక్కచేయకుండా ఆర్గనైజర్ల ఆగడాలు పూటకు ఒక రకంగా మారుతున్నాయి.మే 15న సెక్రటేరియట్ లో సమావేశం...జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రాజ్ కుమార్ వచ్చి ఆందోళన కారులతో మాట్లాడి నిరసన విరమింప జేశారు.అనంతరం కలెక్టర్ రైతు నాయకులతో మాట్లాడి ఈనెల పదిహేనున హైదరాబాద్ లో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మొక్కజొన్న విత్తన కంపెనీల యాజమాన్యం ఆర్గనైజర్లతో సెక్రటేరియట్ లో సమావేశం ఉంటుందని అన్నారు.త్వరలోనే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు.నాయకులు మహేష్,పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, ఈశ్వర్ వాజేడు వెంకటాపురం మండలాల రైతులు పాల్గొన్నారు...

## గట్టమ్మ దేవాలయాన్ని దర్శించిన ఎమ్మెల్సీ కవిత

**కవితక్కకు స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ములుగు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, రమణారెడ్డి**

*ములుగు, మే 12, ప్రభాతవార్త :*



జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ములుగు జిల్లా కేంద్రంలోని ఘట్టమ్మ తల్లిని సోమవారం దర్శించుకున్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామ సమీపంలో గల ఎరుకల నాంచారమ్మ ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆమె కు ములుగు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోవింద నాయక్, టిఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. గట్టమ్మ తల్లి ని దర్శించుకున్న సందర్భంలో గిరిజన పూజారులు ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి నుదుటన కుంకుమ తిలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్, టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, నాయకులు కోయిల మహేష్, అంతటి రాము తదితరులు ఉన్నారు.

## మృతురాలుకుటుంబానికి తుడుందెబ్బ సాయం,,!!

**తెల్లం ప్రియాంకం కుటుంబాన్ని పరమార్స**

**మండల తుడందెబ్బ ఆద్వ ర్యంలో ఓదర్పు**

*తాడ్వకయి ప్రభాతవార్త మే 12*

మండలంలో వెంగ్లాపురంకు చెందిన తెల్లం ప్రియంక ఇటీవాల ఆత్మహత్యకు పాల్పడింది. ఆగ్రామాన్ని తుడుందెబ్బ రాష్టకమిటి నాయకులు సందర్సించారు. మండలకమిటి అద్యక్షుబు మోకాళ్ల వెంకటేష్ అద్వర్యంలో మృతురాలు కుటుంబాన్ని పరమార్సించారు. బియ్యం, ఆర్థికసాయం చేశారు. ఈసందర్భంగా రాష్ట్రం అద్లక్షుడు కొప్పుల రవి మాట్లాడుతూ పేదవాల్లకు ఏకత్వం వచ్చినా గిరిజన సంఘాలు వెన్నంటు ఉండి ఆదుకుంటాయన్నారు ప్రియంక మృతిచెందడం దురదృష్టకరమని తెలిపారు తెలివిగల అమ్మాయి తల్లిదండ్రులకు అండగా నిలబడుతది అనుకున్నారన్నారు. ప్రియాంక మృతిచెంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిందని ఆవేదన వ్యాక్తం చేశారు. తాటినరేష్, పూనెం సుబర్సన్, రేగసతీష్, మాజి సర్పంచు రేగప్రమీల, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం తరలించాలని కోరుతూ

# కిరోసిన్ పోసుకొని ఆందోళన

*దంతాలపల్లి మే 12 ప్రభాతవార్త*

పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని లారీలతో వెంటనే తరలించాలని. షేక్ యాకూబ్ కిరోసిన్ పోసుకున్న సంఘటన సోమవారం సాయంత్రం మండలంలోని కుమ్మరి కుంట్ల కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుని చెప్పిన వివరాల ప్రకారం గత 38 రోజుల క్రితం వరి ధాన్యం కేంద్రానికి తరలించి 11వ నెంబర్ తో ఆరబోసుకోగా కొనుగోలు చేయాలని కోరితే తలును శుభ్రం చేసిన తర్వాత పెడతామని నిర్వాహకులు చెప్పడంతో ఆలస్యంగా తాలును శుభ్రం చేసి కొనుగోలుకు సిద్ధంగా ఉంచడంతో నిర్వాహకులు వరి ధాన్యాన్ని కాంటా



నిర్వహించారు. కానీ రోజులు గడుస్తున్న బస్తాలను లారీలో తరలించకుండా వెనకపెట్టిన రైతుల వడ్లను తరలిస్తున్నారని బాధితుడు నిర్వాహకులతో చెప్పడంతో నీవు ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించడంతో ఆరుగాళ్ళు కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రంలో లారీలు వచ్చిన వడ్లను తరలించకపోవడంతో మనస్థాపానికి గురై కిరోసిన్ పోసుకొని నిరసన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.